## 18న మేడ్చల్ ప్రభుత్వ ఐటిఐలో జాబ్ మేళా

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబరు 16, ప్రభాతవార్త** ఈ నెల 18వ తేదీన మేడ్చల్‌లోని ప్రభుత్వ ఐటిఐ కాలేజీలో జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు మేడ్చల్ జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎం.రాధిక పేర్కొన్నారు. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాకు చెందిన నిరుద్యోగ యువతి, యువకులు ఈ జాబ్‌మేళాలో పాల్గొనాలని ఆమె సూచించారు. సోమవారం ఆమె పేర్కొంటూ మేడ్చల్ ప్రభుత్వ ఐటిఐలో ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు జాబ్‌మేళా ఉంటుందన్నారు. హెచ్ఆర్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వారు జాబ్‌మేళాలో పాల్గొంటున్నట్లు వివరించారు. పోస్టులు సెల్స్ ఎక్జుక్యూటీవ్స్ ఎస్ఎస్‌సి లేదా డిగ్రీ విద్యార్హత అని, 16వేల నుంచి 17వేల వేతనం ఉంటుందన్నారు. పోస్టు కమ్మిస్ 1,2,3, డిప్లొమా ఇన్ హోటల్ మేనేజ్‌మెంట్ విద్యార్హత అని, 15నుంచి 25వేల వేతనాలు ఉంటాయన్నారు. టెక్నిషియన్స్ ఐటిఐ ఎలక్ట్రిషియన్ విద్యార్హత అని, 16వేల నుంచి 19వేల వరకు వేతనాలు ఉంటాయని అన్నారు. ఆసక్తి ఉన్న వారు డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.ఎన్ఏసి,జిఒవి.ఇన్ పోర్టల్‌లో రిజిష్టర్ చేసుకుని హాజరుకావాలని హెచ్ఆర్ ప్రతినిధులచే ఇంటర్వ్యూలు ఉంటాయని జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎం.రాధిక సూచించారు.



రంగారెడ్డి । వికారాబాద్ । మేడ్చల్

వార్త

## నేడు హకీంపేట్‌కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాక

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబరు 16, ప్రభాతవార్త**

భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శీతాకాల విడిది కోసం బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంకు చేరుకోవటానికి మేడ్చల్ జిల్లా పరిధిలోని హకీంపేట్ ఎయిర్‌పోర్టుకు మంగళవారం చేరుకుంటున్నందున మేడ్చల్ జిల్లా అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసింది. ముందుగా న్యూఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో మేడ్చల్ జిల్లా పరిధిలోని హకీంపేట్ ఎయిర్‌పోర్టుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేరుకోనున్నారు. రాష్ట్ర గవర్నర్, ముఖ్యమంత్రి, మంత్రులు పలువురు విఐపిలు ఆమెకు స్వాగతం పలకటానికి హకీంపేట్ ఎయిర్‌పోర్టుకు ముందుగానే చేరుకోనున్నారు. రాష్ట్రపతి హకీంపేట్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్న తరువాత ఆమె బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంకు చేరుకోనున్నారు. ఆమె ఈ నెల 17నుంచి 21వ తేదీ వరకు శీతాకాల విడిది సందర్భంగ రాష్ట్రపతి నిలయంలో బస చేయనున్నారు. ఐదు రోజుల పాటు ఇక్కడి నుంచే పలు ప్రాంతాలలో జరిగే కార్యక్రమాలకు రాష్ట్రపతి రాకపోకలు నిర్వహించనున్నారు. రాష్ట్రపతి రాక సందర్భంగ మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్‌తో పాటు పలువురు జిల్లా అధికారులు పాల్గొని ఏర్పాట్లు సిద్ధం చేశారు.



పరీక్ష కేంద్రాలను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్, జిల్లా ఎస్పీ నారాయనరెడ్డి

## ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-2 పరీక్షలు

### పరీక్ష కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్లు, ఎస్పీ

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త:** గ్రూప్-2 పరీక్ష రెండవ రోజు సోమవారం ప్రశాంతంగా ముగిసింది. జిల్లాలోని అన్ని పరీక్ష కేంద్రాల వద్ద గట్టి బందోబస్తును పోలీసు శాఖ నిర్వహించారు. జిల్లా పరిధిలో నిర్వహిస్తున్న గ్రూప్-2 పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్, జిల్లా ఎస్పి నారాయణరెడ్డి సందర్శించారు. పట్టణంలోని గర్ల్స్ హైస్కూల్, నాగార్జున హై స్కూల్, సిద్ధార్థ హై స్కూల్, భాష్యం, సంఘం లక్ష్మిబాయి స్కూల్, శ్రీచైతన్య స్కూల్, సాయి డెంటల్ కళాశాల, భృంగి ఇంటర్నేషనల్ స్కూల్ లలో జరుగుతున్న గ్రూప్ -2 పరీక్ష కేంద్రాలను కలెక్టర్, జిల్లా ఎస్పీ లు సందర్శించి పరిశీలించారు. పరీక్ష నిర్వహణ గదులను, వైద్య, ఇతర సౌకర్యాలను కలెక్టర్ తనిఖీ చేశారు. అభ్యర్థుల హాజరు వివరాలను అడిగి తెలుసుకున్నారు. పరీక్ష కేంద్రంలో మౌళిక సదుపాయాలతో పాటు వైద్య సదుపాయాలను కలెక్టర్ పరిశీలించారు. గ్రూప్-2 పరీక్షకు 7,213 మంది అభ్యర్థులు హాజరుకావాల్సి ఉండగా, 3,755 మంది హాజరు కాగా, 3,458 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు. రెండవ రోజు 52 శాతం మేరకు అభ్యర్థులు పరీక్షకు హాజరైనట్లు సంబంధిత అధికారులు తెలిపారు.

### పరీక్షాకేంద్రాన్ని పరిశీలించిన ఎస్పి



**పూడూరు, డిసెంబరు 16, ప్రభాతవార్త :** పూడూరు మండలం పరిధిలోని ఎన్కెపల్లి ఆదర్శపాఠశాలలో నిర్వహిస్తున్న గ్రూప్2 పరీక్షాకేంద్రాన్ని సోమవారం వికారాబాద్ జిల్లా ఎస్పి నారాయణరెడ్డి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రూప్2 రెండవరోజు జరుగుతున్న పరీక్షకు హాజరైన అభ్యర్థులవద్ద సెల్‌ఫోన్‌లు,ఎలాంటి ఎల్రక్టానిక్ పరికరాలు ఉండకుండా చూడాలన్నారు. అభ్యర్థులకు మంచినీటి,తదితర సౌకర్యాలను కల్పించాలని సూచించారు.పరీక్షకు హాజరైన అభ్యర్థుల సంఖ్యను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా తగిన చర్యతీసుకోవాలని సిబ్బందికి సూచించారు.ఆయన వెంట స్థానిక ఎస్ఐ మధుసూధన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

### ఇబ్రహీంపట్నంలో..

**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 16, ప్రభాతవార్త :** రెండవ రోజు గ్రూప్-2 పరీక్షలు ప్రశాంతంగా ముగాశాయి. మొదటి రోజుతో పోలిస్తే రెండవ రోజు పరీక్షకు 174 మంది అభ్యర్థులు తక్కువగా హాజరయ్యారు. ఇబ్రహీంపట్నం, ఆదిభటన్ల పోలీస్ స్టేషనల్ల పరిధిలో 24 పరీక్షా కేంద్రాలు ఏర్పాటే చేశారు. మొత్తం 16,584 మంది అభ్యర్థులు పరీక్షా రాయాల్సి ఉండగా రెండవ రోజు పరీక్షకు 7270 ( 43.83% ) మంది అభ్యర్థులు హాజరయ్యారు. 9314 మంది అభ్యర్థులు గ్రూప్-2 పరీక్షకు హాజరు కాలేదు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీసులు భారీ భందోబస్తును ఏర్పాటు చేశారు.

### మానవత్వం చాటుకున్న సిఐ మధు

ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీ ఇందూ ఇంజనీరింగ్ కళాశాలలో సిఐ మధు గ్రూప్- 2 పరీక్ష విధులు నిర్వహిస్తున్నరు. ఈ తరుణంలో పరీక్ష రాయడానికి ఓ నిండు గర్భిణీ వచ్చింది. అమే బాధ చూసి చలించిపోయిన సిఐ మధు మానవత్వంతో తన పోలీస్ వాహనంలో కళాశాల మేయిన్ గేట్ నుండి సుమారు అర్ధ కిలోమీటర్ ధూరంలోని పరిక్ష హల్ వరకు దింపారు. మానవత్వం చాటుకున్న సిఐ మధుకు ప్రజలు ప్రశంసించారు.

## శాబాద్‌లో రెండు ఇళ్లలో చోరీ

### 8తులాల బంగారం, 4కిలోల వెండి, 7లక్షల నగదు ఆపహరణ



చోరీకి గురైన ఇంట్లో పరిశీలిస్తున్న పోలీసులు

**శాబాద్, డిసెంబరు 16, ప్రభాతవార్త :**

రెండు వేరువేరు ఇండ్లలో గుర్తుతెలియని దుండగులు దొంగతనానికి పాల్పడిన సంఘటన శాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. శాబాద్ పోలీస్ ఇన్స్పెక్టర్ కాంతారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం....శాబాద్ మండల కేంద్రానికి చెందిన కొండా సుధీర్ నగరంలో నివాసం ఉంటున్నాడు. శాబాద్ ఇంటిలో ఎవరు లేనిది గమనించిన దుండగులు ఇంటి తాళాలు పగలగొట్టి బీరువాలో ఉన్న నాలుగు కిలోల వెండి వస్తువులు, తులం బంగారు ఆభరణాలు ఎత్తుకెళ్లారు. అదే కాలనీలోని రాహుఫ్ కుమారుని పెళ్లి చేసేందుకు బంగారు ఆభరణాలు, ఇతర సామాగ్రి కొని ఇంటిలో పెట్టి బట్టలు కొనేందుకు అందరూ హైదరాబాద్‌కు వెళ్లారు. ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ఇంటి తాళాలు పగలగొట్టి బీరువాలో పెట్టిన ఏడు తులాల బంగారు ఆభరణాలు, రూ.7లక్షల నగదు ఆపహరించుకు వెళ్లారు. అలాగే శాబాద్ గ్రామానికి చెందిన వసంతం యాదగిరి టీవీఎస్ ఎక్సెల్ మోటార్ సైకిల్‌ను దొంగలించారు. క్లూస్‌టీంతో దుండగుల ఆధారాలను సేకరించారు. ఈమేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు నేర్పిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# గ్రామాల్లో విచ్చల విడిగా బెల్టు షాపులు

## అధిక ధరలకు మద్యం అమ్మకాలు చోద్యం చూస్తున్న ఎక్సైజ్ అధికారులు

**కొడంగల్,డిసెంబరు 16ప్రభాతవార్త**

కొడంగల్ ఎక్సైజ్ డివిజన్ పరిధిలో జిల్లాలో ఎక్కడా లేని విధంగా మద్యం ఏరులై పారుతుంది.ఊరూరా వెలుస్తున్న బెల్టు షాపుల్లో విచ్చల విడిగా మద్యం అమ్మకాలతో మందుబాబుల జీవితాలను చిన్నాభిన్నం చేస్తున్నాయి. గ్రామాల్లో ఉన్న చిన్న పాటి కిరాణ కొట్టులు సైతం మద్యం దుకాణాలుగా తయారవుతున్నాయి.కొందరు మద్యం అమ్మేందుకే కిరాణ దుకాణాలు పెట్టుకున్నట్లు తెలుస్తుంది.గ్రామాల్లో బెల్టుషాపులపై ఎక్సైజ్ అధికారులు దృష్టి సారించక పోవడంతో మూడు ఆఫ్‌లు,ఆరు బీర్ల లెక్కన బెల్టు దుకాణాలు యధేచ్ఛగా కొనసాగుతున్నాయి.నెలనెల వేతనాలు తీసుకుంటున్న ఎక్సైజ్ అధికారులు మద్యం వ్యాపారులు అందించే మామూళ్ళతో బెల్టుషాపుల కట్టడికి చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.బెల్టు షాపుల నిర్వహకులతో పాటు వారికి మద్యం అమ్మిన వైన్ షాపులపై కూడ కేసులు నమోదు చేస్తే బెల్టు షాపులు తగ్గుతాయని పలువురు పేర్కొంటున్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లోని ఆయా గ్రామాలకు వైన్ షాపుల నుంచి మద్యం భారీగా కొనుగోలు చేస్తున్నారు.కొనుగోలు చేసిన మద్యం కాటన్‌లను బహిరంగంగానే ఆటోలు,బైక్‌లపై తీసుకు వెళ్తున్నప్పటికి ఎక్సైజ్ అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదు.కొన్ని గ్రామాల్లో ఇళ్ళలో కూడ బెల్టు షాపులు నిర్వహిస్తున్నారు.చిన్న చిన్న టీ కొట్టు కిరాణ దుకాణాల్లో బెల్టు షాపులు నిర్వహిస్తున్నారు.గ్రామాల్లో ఉదయం 7గంటలకే తెరుచుకొనే బెల్టు షాపులు అర్ధరాత్రి వరకు కూడ మద్యం విక్రయిస్తున్నారు.దీంతో గ్రామాల్లో శాంతి భద్రతలకు కూడ భంగం కలుగుతుందని పలువురు పేర్కొంటున్నారు. బెల్టు దుకాణాల్లో అధిక ధరలకు మద్యం విక్రయిస్తు మందుబాబుల జేబులకు చిల్లు పెడుతున్నారు.ఒక్క క్వాటర్‌పై రూ.15 నుంచి రూ.20,ఒక్క బీరుపై రూ.20 వరకు పెంచి వి క్రయిస్తున్నారు.మండల పరిధిలోని చిట్లపల్లి, అంగడిరైచూర్, రుద్రారం,టేకులకోడ్,లక్ష్మీపల్లి, సంగాయపల్లి, ఖాజాఅహ్మద్ పల్లి, పాటిమీదిపల్లి,చిన్ననందిగామ ,పెద్దనందిగామ, హస్నాబాద్,





పర్సాపూర్ తదితర గ్రామాలతో పాటు పక్క మండలం దౌల్తాబాద్ మండలంలోని నీటూర్,నర్సాపూర్,కౌడీడ్ తదితర గ్రామాలతో పాటు నియోజకవర్గంలోని మారుమూల గ్రామాల్లో బెల్టుషాపులు విచ్చల విడిగా కొనసాగుతున్నా. ఇదిలావుండగా మారుమూల గ్రామాల్లో సైతం బెల్టు షాపులు జోరుగా పెరుగడంతో రోజు,రోజుకు తగాదాలు కూడ పెరుగుతు న్నాయని ఆయా గ్రామాల ప్రజలు,మహిళా సంఘాలు ఆందోదళన చెస్తున్నారు. మద్యం తాగి ఏదో కారణంతో చిన్న చిన్న మాటలతో గోటితో పోయేది గోడ్డళ్ళ వరకు తగాదాలు జరుగుతుండడంతో పాటు భార్య భర్తల గొడవలు కూడ అధికంగానే చోటుచేసుకుంటున్నాయని పలు గ్రామాల ప్రజలు పేర్కొంటున్నారు. బెల్టు షాపులపై పలుమార్లు పోలీసులకు,ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. గ్రామాల్లో విధికో బెల్టు దుకాణాలు ఉన్నాయని పేర్కొం టున్నారు.బెల్టు షాపులను చూసి చూడనట్లు వదిలివేయడానికి కారణం మాముళ్ళేనని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా గ్రామాల్లో ఉన్న బెల్టు షాపులను తొలగించి గ్రామాల్లో పెరుగుతున్న తగాదాలను ఆరికట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.బెల్టు దుకాణాలకు కాటన్‌ల కొద్ది మద్యం సరఫరా చేస్తున్న వైన్ షాపుల యజమానులపై కూడ చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



## సమస్యల సత్వర పరిష్కారానికి ప్రజావాణి

### జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబరు 16, ప్రభాతవార్త**

ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందున జిల్లా సంబంధిత అధికారులు ప్రజల నుంచి అందే ధరఖాస్తులు, ఫిర్యాదులను పరిశీలించి పరిష్కరించాలని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో ప్రజావాణి కార్యక్రమం జరిగింది. జిల్లా వ్యాప్తంగ ప్రజల నుంచి 69ధరఖాస్తులు, ఫిర్యాదులు, వినతిపత్రాలు అందినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ వివిధ శాఖలలో ప్రజా సమస్యల పరిష్కారంకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. వినతులను చేపట్టెన చర్యలను ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేయాలని సూచించారు. ఆర్జీలను పెండింగ్‌లో పెట్టకుండ ఎప్పటికపుడు పరిశీలన చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వివిధ శాఖల సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో..



ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తులను తీసుకుంటున్న జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్, డిసెంబరు 16 ప్రభాతవార్త :** ప్రజావా ణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులను పెండింగ్‌లో పెట్టకుండా సత్వ రమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి అన్నారు. సోమ వారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు అందజేసిన అర్జీలను కలెక్టర్ సి. నారాయణరెడ్డి కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ వివరాలను ఆన్‌నైల్‌లో పోర్టల్‌లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 67 ఫిర్యాదులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమసింగ్, వివిధ శాఖల అధికారులు, మున్సిపల్ అధికారులు,మండల తహసీల్దార్‌లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఎంపి ఆర్.కృష్ణయ్యకు శుభాకాంక్షలు

**శాబాద్, డిసెంబరు 16, ప్రభాతవార్త :** ఎంపీగా ఆర్.కృష్ణయ్య ప్రమాణస్వీకారం చేసిన అనంతరం ఢిల్లీలో బీసీసేన జాతీయ అధ్యక్షుడు బర్క కృష్ణ, నాయకులు అరుణ్ తదితరులు ఆయనను కలిసి పుష్పగుచ్ఛలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.



## బైకులు ఢీకొని యువకుడి మృతి

**దుద్యాల,డిసెంబరు 16, ప్రభాతవార్త:** ఎదురెదురుగా వస్తున్న రెండు బైకులు ఢీకొనడంతో ఓ యువకుడు మృతి చెందిన సంఘటన దుద్యాల్ సమీపంలో సోమ వారం చోటుచేసుకుంది.మృతుడి బంధువులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..దుద్యాల గ్రామానికి చెందిన నీరటి బుగ్గప్ప బైక్ పై దుద్యాల గేటు నుండి దుద్యాల గ్రామానికి వస్తుండగా దుద్యాల గ్రామం నుండి దుద్యాల గేటు వైపు టీఎస్34కె 6972 బైక్ పై గుండ్లపల్లి నరసింహులు వెళుతుండగా దుద్యాల సమీపంలోని మోగులాలి బండవద్ద రెండు బైకులు ఎదురెదురుగా ఢీకొన్నాయి. దీంతో నీరటి బుగ్గప్పకు తలకు తీవ్ర గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మృతుడి తల్లి రుక్కమ్మ, కుటుంబ సభ్యులు అక్కడికి చేరుకున్నారు. మృతి చెందిన కొడుకును చూసి కన్నీరు మున్నీరు అయ్యింది. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పంచనామ నిర్వహించి, పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని కొడంగల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇది ఇలా ఉండగా.. బైకును ఢీకొట్టిన ఎదుటి వ్యక్తికి ప్రమాదకరమైన గాయాలు కాకపోవడం..ఎదురెదురుగా బైకులు ఢీకొంటే చనిపోయిన వ్యక్తి తల వెనకాల భాగంలో మాత్రమే తలపగలడం, శరీరానికి ఎలాంటి గాయాలు లేవని గుర్తించిన మృతుడి తల్లి రుక్కమ్మ కుటుంబ సభ్యులు బుగ్గప్ప మృతి చెందిన తీరు పట్ల అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మృతుడికి ఏడాది కిందటే వివాహం కాగా, భార్య మనీల 9 నెలల గర్భవతి కావడంతో డెలివరీ కొరకు పుట్టింటికి వెళ్ళింది. 28 ఏళ్ల యువకుడు మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతుడు తల్లి రుక్కమ్మ ఫిర్యాదుతో బొంరాస్‌పేట్ ఎస్సై రవూఫ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

### అదుపుతప్పి చెరుకు లారీ బోల్తా....



రహదారిపై బోల్తా పడ్డ చెరుకు లారీ

**శాబాద్, డిసెంబరు 16, ప్రభాతవార్త :** అదుపుతప్పి చెరుకు లారీ బోల్తా పడ్డ సంఘటన శాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం రాత్రి చోటుచే సుకుంది. శాబాద్ మండల కేంద్రానికి సమీపంలో ముంబై=బెంగళూర్ జాతీ య లింక్ రహదారిపై ప్రమాదవశాత్తు చెరుకు లారీ అదుపుతప్పి బోల్తా పడింది. ఈ సంఘటనలో ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగలేదు. సోమవా రం మరోలారీని తీసుకుని చెరుకు లోడ్ చేసి పంపించారు.

## వికలాంగులకు అన్ని సదుపాయాలు కల్పిస్తాం

### జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీలత



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీలత

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్, డిసెంబరు 16 ప్రభాతవార్త :** వికలాంగులకు అన్ని సదుపాయాలను కల్పించేందుకు కృషిచేస్తామని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీలత పేర్కొన్నారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశం మందిరంలో సోమవారం జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, జిల్లా సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీలత మాట్లాడుతూ... వికలాంగులు తమకు కేటాయించిన పనులను సక్రమంగా నిర్వహిస్తున్నారని, వారు పని చోట ర్యాంపులు, కావాల్సిన సదుపాయాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. వికలాంగులకు సంక్షేమ శాఖ తరుపున అమలవుతున్న పథకాలను దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా సదరం సర్టిఫికేట్‌ల జారీలో జాప్యం జరగకుండా చూడాలని పీడి డిఆర్డీఎను కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి సంధ్యారాణి, జిల్లా వికలాంగుల సంఘం అధ్యక్షులు నర్సింహచారి తదితరులు పాల్గొన్నారు.



కమిషన్ చైర్మన్‌ను వినతిపత్రం అందజేస్తున్న మాదాసి, మాదారి కురవ సంఘం నాయకులు

## మాదాసి మాదారి కురవలను ఏ జాబితాలో చేర్చాలి

### సంఘం షాద్‌నగర్ తాలుకా అధ్యక్షుడు సింధం విఠలయ్య

**షాద్‌నగర్, డిసెంబరు 16 ప్రభాతవార్త :** ఎస్సీ వర్గీకరణలో మాదాసి మాదారి కురవలను "ఏ" జాబితాలో చేర్చాలంటూ మాదాసి మాదారి కురవ సంఘం షాద్‌నగర్ తాలుకా అధ్యక్షుడు సింధం విఠలయ్య కోరారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ మాదాసి, మాదారి కురవ సంఘం నాయకులు సోమవారం ఎస్సీ వర్గీకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏకసభ్య విచారణ కమిషన్ చైర్మన్, హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి డాక్టర్ షమీమ్ అఖ్తర్‌ను ప్రభుత్వ రాష్ట్ర సచివాలయంలో ప్రత్యేకంగా కలుసుకొని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్‌కు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. అన్ని రంగాల్లో వెనకబడ్డ మాదాసి, మాదారి కురవల అభ్యున్నతికి పాటుపడాలని కోరారు. షెడ్యూల్డు కులాల ఉప వర్గీకరణపై తమ సంఘం ద్వారా అభిప్రాయాలను పంచుకున్నారు. వర్గాల సామాజిక, ఆర్థిక వెనకబాటు కారణంగా విద్య, ఉద్యోగాలలో రిజర్వేషన్లు పొందడంలో ఎదుర్కొంటున్న అన్యాయాల గురించి వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ షమీమ్ అఖ్తర్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణపై ప్రత్యేక అధ్యయనం కోసం ప్రతిపాదనలు, వినతులు కీలకమన్నారు. న్యాయపరమైన అంశాలు, సామాజిక పరిస్థితులను పరిశీలించేందుకు ప్రభుత్వం కమిషన్‌ను ఏర్పాటు చేసిందని తెలిపారు. తప్పకుండా ప్రభుత్వం పరిశీలించి న్యాయం చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాదాసి, మాదారి కురవ సంఘం తాలుకా ఉపాధ్యక్షులు నత్తి శివరాములు, బండల లక్ష్మయ్య, కోశాధికారి కోయ్యల నరసింహులు, బండల బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## భారీమొత్తం రేషన్ బియ్యం పట్టివేత



సివిల్ సప్లైస్ గోదాంకు తరలిస్తున్న రైషన్ బియ్యం

**ఇబ్రహీంపట్నం, డిసెంబరు 16, ప్రభాతవార్త :** పేద ప్రజలకు అందాల్సిన రేషన్ బియ్యం పక్కదారి పడుతున్నాయి. ఇబ్రహీంపట్నం మండల పరిధిలో రేషన్ బియ్యం బ్లాక్ మార్కెట్ భారీగా పెరిగింది. తనిఖీలు చేయాల్సి అధికారులు నిర్లక్ష్యపు నీడలో వ్యవహరిస్తున్నారు. ఇదే అధనుగా చేసుకున్న రేషన్ బియ్యం వ్యాపారస్తులు వారి దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా కాగిస్తున్నారు.ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ గోడౌన్‌లో సోమవారం పోలీసులు స్వాధీనం చేసుకున్న 13 టన్నుల పిడిఎస్ రైస్ దీనికి నిదర్శనం. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులకు పక్కా సమాచారం మేరకు ఈ దాడులు నిర్వహించారు. ఇబ్రహీంపట్నం మండలం మంగల్‌పల్లి పరిధిలోని అగ్నిమాపక కార్యాలయం సమీపంలో ఓ మినీ రైస్‌మిల్‌లో అక్రమంగా నిల్వ ఉంచిన సుమారు 13 టన్నుల పైగా రైషన్ బియ్యం స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని సివిల్ సప్లైస్ అధికారులు అందజేసి ఇబ్రహీంపట్నం మార్కెట్ యార్డులోని సివిల్ సప్లైస్ గోదామ్‌కు తరలించారు.

### డీజిల్‌ను అక్రమంగా తరలిస్తున్న లారీ పట్టివేత



పోలీసులు పట్టుకున్న డిజిల్ లారీ ట్యాంకర్

**పరిగి డిసెంబర్ 16 ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా పరిగి పట్టణంలో సోమవారం కర్ణాటక రాష్ట్రం ముధోల్ నుంచి హైదరాబాద్ కు అక్రమంగా డీజిల్ తరలిస్తున్న లారీ ట్యాంకర్‌ను టాస్క్ ఫోర్స్ పోలీసులు పక్కా సమాచారంతో పట్టుకున్నారు.. ట్యాంకర్ ను అదుపులోకి తీసుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు, వాహనాన్ని పరిగి పోలీస్ స్టేషన్కు తరలించారు. కర్ణాటక రాష్ట్రంలో డీజిల్ ధరలు తక్కువగా ఉన్నందున అక్రమంగా అక్కడి నుంచి హైదరాబాద్కు రవాణా చేస్తున్నారని ప్రాథమిక సమాచారం.. అదుపులోకి తీసుకున్న ట్యాంకరు డ్రైవర్ల పై డిటి ద్వారా పంచనామ చేసి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పరిగి ఎస్సై సంతోష్ కుమార్ తెలిపారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగులు వినూత్న నిరసనలు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబరు 16, ప్రభాతవార్త**

సమగ్ర శిక్ష ఉద్యోగులు వినూత్న రీతిలో సమ్మెలో భాగంగ కళ్లకు గంతలు కట్టి నిరసనలు తెలియజేశారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ముందు సమగ్ర శిక్ష ఉద్యోగులు సమ్మెలో భాగంగ ధర్నా చేశారు. వీరికి మేడ్చల్ నియోజకవర్గ బిజెపి నాయకులు ఏనుగు సుదర్శన్‌రెడ్డి పాల్గొని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగ బిజెపి నాయకులు ఏనుగు సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరించాలని, క్రమబద్ధీకరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం జిల్లా సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఫణికుమార్ ఆధ్వర్యంలో సమ్మె కొనసాగుతూ నిరసన కార్యక్రమాలు, ధర్నాలను కొనసాగిస్తున్నారు.



## సిసి రోడ్డు వేయాలని ప్రజావాణిలో వినతి



అపూర్వ చౌహాన్‌కు వినతిపత్రం అందజేస్తున్న అసోసియేషన్ సభ్యులు

**పేట్ బషీరాబాద్, డిసెంబర్ 16, ప్రభాతవార్త**
గాయత్రి నగర్‌లో సిసి రోడ్డు వేయాలని జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు సోమవారం ప్రజావాణిలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గాయత్రి నగర్ ప్రధాన రహదారులు గుంతల మయంగా మారి పాదాచారులు నడవలేని పరిస్థితిలో ఉందని దీనికి తోడు పారిశుధ్య కార్మికులు రావడంలేదని పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు అచ్యుత వర్ధన్, విజయభాస్కర్, శ్రీరాములు, శ్రీనివాస్ రెడ్డి, మహేష్ కుమార్, రాజిరెడ్డి, శివరావు, రామరాజు, రమేష్ పాల్గొన్నారు.

## తెలుగు జాతి పౌరుష చిహ్నాం రాణీ రుద్రమదేవి



రాణీ రుద్రమదేవి చిత్రపటానికి నివాళులు అర్పించిన దృశ్యం

**చిక్కడపల్లి, డిసెంబరు 16 ప్రభాతవార్త:** తెలుగు జాతి పౌరుష చిహ్నాం గా రాణీ రుద్రమదేవి దేవి నేటికీ చరిత్ర పుటలలో నిలిచి వున్నారని ప్రముఖ జర్నలిస్ట్ జయ సూర్య అన్నారు. శ్రీ త్యాగరాయ గానసభ లోని కళా సుబ్బారావు కళా వేదిక పై గానసభ నిర్వహణలో జరుగుతున్న ఎందరో మహానుభావులు కార్యక్రమ పరంపర లో భాగంగా రాణీరుద్రమదేవి యాదిలో పేరిట సంస్మరణ సమావేశం గానసభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి అధ్యక్షతన జరిగింది. ప్రధాన వక్త గా జయసూర్య పాల్గొని మాట్లాడుతూ తనపై యుద్ధం ప్రకటించిన సమయం లో వెన్ను చూపక పోరాడిన యోధురాలు రుద్రమ అని చెప్పారు.సభలో గాయని గరిమెళ్ళ సీత,గానసభ పాలక మండలి సభ్యురాలు గన్నవరపు గీత , కేంద్ర సెన్సార్ బోర్డు సభ్యుడు చంద్ర శేఖర్ పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

### హాజరైన ఎమ్మెల్యే ముఠాగోపాల్




కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ముఠాగోపాల్, పాశం రవి, ముఠా జైసింహా

**చిక్కడపల్లి డిసెంబరు 16 ప్రభాతవార్త:**
జీసస్ ది డోర్ చర్చ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పాశం రవి ఆధ్వర్యంలో సోమవారం గాంధీనగర్‌లోని వాల్మీకి నగర్లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. సోమవారం జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే ముఠాగోపాల్, బీఆర్ఎస్ యువ నాయకుడు ముఠా జయసింహా కేక్ కట్ చేసి పండుగ శుభాకాంక్షలు తెలిపి ముఠాగోపాల్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతి సంవత్సరం క్రిస్మస్ పండుగకు కానుకలు అందజేయడం జరిగిందన్నారు. తెలంగాణ ఫాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సీ.ఎస్. లేనియల్, ఫాస్టర్లు డానీయల్, రాంచదర్, మధు, సమ్యూల్ టేలరో ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వి.శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు రాకేశకుమార్, సీనియర్ నాయకుడు ముఠానరేశ్, నాయకులు పున్న సత్యనారాయన్,ఎర్రం శ్రీనివాస్ గుప్తా, ఆనంద్, పెద్ద సంఖ్యలో క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

## ఘనంగా కాసాని కృష్ణ వర్ధంతి వేడుకలు



కాసాని కృష్ణ విగ్రహ ఆవిష్కరణ

**నిజాంపేట్, డిసెంబర్ 16, ప్రభాతవార్త**
మాజీ ఎంపిటిసి కాసాని కృష్ణ ముదిరాజ్ 18వ వర్ధంతి వేడుకలు స్థానిక కార్పొరేటర్ కాసాని సుధాకర్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాసాని వీరేష్ ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బాచుపల్లి మత్స్య సహకార సంఘం వద్ద ఏర్పాటు చేసిన కృష్ణ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆయన అనంతరం మున్సిపల్ కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేశారు.కార్యక్రమంలో కార్పొరేటర్లు ఆగం రాజు, ఆగం పాండు, కోలన్ వీరేందర్ రెడ్డి, బాలాజీ నాయక్, కో ఆప్షన్ సభ్యులు సలీం, ఎన్ఎంసి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ నందిగామ సత్యనారాయణ తదితరులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన సేవలను స్మరించుకున్నారు.

**కాసాని కృష్ణ ముదిరాజ్‌కు కార్పొరేటర్ నివాళి**
కాసాని కృష్ణ ముదిరాజ్ వర్ధంతి సందర్భంగా సోమవారం 17వ డివిజన్ కార్పొరేటర్ ఆగం రాజు ముదిరాజ్ ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో 16వ డివిజన్ కార్పొరేటర్ ఆగం పాండు ముదిరాజ్, 19వ డివిజన్ కార్పొరేటర్ కాసాని సుధాకర్ ముదిరాజ్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు సురేష్, నందిగామ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## 'వుంభావ సరస్వతికి సప్తస్వరార్చన'



గానం చేస్తున్న గాయనీ గాయకులు

**చిక్కడపల్లి, డిసెంబరు 16 ప్రభాతవార్త:** శోభా ఇంటర్నేషనల్ అకాడమి అధినేత్రి, ప్రముఖ గాయనీ శోభారాణి ఆధ్వర్యంలో చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాలలిత కళావేదికలో గానగంధర్వ ఘంటసాల మాస్టారు ఆశీస్సులతో 'వుంభావ సరస్వతికి సప్తస్వరార్చన' కార్యక్రమం సోమవారం రాత్రి జరిగింది. గాయనీ గాయకులు అంబాలం శ్రీకాంత్, వెంకటేశ్వరరావు, మల్లాది శ్రీనివాస్, ఆది నారాయణ, విఆర్‌కె.ఫణి, నాగేశ్వరరావు, సతీష్‌కుమార్ తదితరులు అద్భుతంగా సాగింది.

## కల్లుగీత కార్మికులపై ఎక్సైజ్ అధికారుల దాడులను ఆపాలి

**-మోకుదెబ్బ జాతీయ అధ్యక్షులు అమరవేణి నర్సాగౌడ్**



సమావేశంలో మాట్లాడుతున్న నర్సాగౌడ్, సిద్దిరాములుగౌడ్ తదితరులు

**హైదరాబాద్, డిసెంబరు 16,ప్రభాతవార్త:**
గతకొద్దిరోజులుగా గౌడకులస్తులు, గీతకార్మికులపై ఎక్సైజ్ అధికారులు చేస్తున్న దాడులును అరికట్టాలని మోకుదెబ్బ జాతీయ అధ్యక్షులు అమరవేణి నర్సాగౌడ్ డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం సంఘం రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముత్యం నర్సింలు గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి నర్సాగౌడ్, జాతీయ సెక్రెటరీ జనరల్ రాగుల సిద్ది రాములు గౌడ్ తదితరులు హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా నర్సాగౌడ్ మాటాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆనవాయితిగా గౌడకులస్తులకే ఎక్సైజ్ శాఖ మంత్రి పదవి ఇవ్వడం జరుగుతుంది కాని ఈసారి గౌడ కులస్తులకు కాకుండా ఇతర వ్యక్తికి ఇవ్వడం ద్వారా గౌడ కులస్తులకు అన్యాయం జరుగుతుందన్నారు. గత ఆరు నెలల నుండి రాష్ట్ర వ్యాప్తంగా కల్లు దుకాణాలపై ఎక్సైజ్ శాఖ దాడులు అధికమయ్యాయన్నారు. గత ఎన్నికల ముందు గీతకార్మికుల రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేస్తూ జనగామ జిల్లా కు పాపన్న జనగామ జిల్లాగా మార్చాలన్నారు, గత ప్రభుత్వం కొకపేటలో గౌడ భవన్ కోసం 5 ఎకరాల భూమిని కేటాయించి భవనాన్ని నిర్మిస్తామని పనులు ప్రారంభించి ఎన్నికల ముందు డ్రామాలు ఆడారని దానిని తెలంగాణ ప్రభుత్వం పనులను వెంటనే ప్రారంభించాలని కోరారు. అలాగే గత ప్రభుత్వం గీత కార్పొరేషన్ చైర్మన్ ను నియమించి నిధులు ఇవ్వకుండా మోసగించిందని తెలంగాణ ప్రభుత్వం వెంటనే గీత కార్పొరేషన్ కు పూర్తి కార్యావర్గాన్ని నియమించి,5 వేల కోట్ల నిధులు కేటాయించి పెడింగ్ ఎక్స్‌గ్రేషియాలను వెంటనే విడుదల చేయాలని కోరారు. కల్తీ పేరిట రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్నా ఆబ్కారి శాఖ దాడులను అరికట్టి అక్రమ వసూళ్లు, వేధింపులు అరికట్టాలని సిఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ లకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి కొండాపురం బాలరాజ్ గౌడ్, జాతీయ కోశాధికారి తిజు బాలేషం గౌడ్, జాతీయ అధికార ప్రతినిధి బాలసాని సురేష్ గౌడ్, రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కేసరి ఆంజనేయులు గౌడ్, ఆనంతుల రమేష్ గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు రాగుల కిరణ్ కుమార్ గౌడ్, సిపతి లింగాగౌడ్ లు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాకు ఆటంకాలు లేకుండా చర్యలు

**టిజిఎస్‌పిడిసిఎల్ సిఎండి ముషారప్ ఫరూఖీ**



పవర్ ట్రాన్స్‌పార్మర్‌ను ప్రారంభిస్తున్న టిజిఎస్‌పిడిసిఎల్ సిఎండి ముషారప్ ఫరూఖీ

**దుండిగల్, డిసెంబర్ 16 ప్రభాతవార్త:**
రానున్న వేసవికాలంలో పెరగనున్న డిమాండ్‌కు తగినట్టుగా విద్యుత్ సరఫరా కోసం దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ తగు చర్యలు చేపట్టిందని సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ముషారప్ ఫరూఖీ ఐఎఎస్ పేర్కొన్నారు. వేసవి సన్నాహక చర్యల్లో భాగంగా వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న పనులను సోమవారం ఆయన తనిఖీ చేశారు. ఇందులో భాగంగా భౌరంపేటలో నిర్మితమవుతున్న 132కెవి సబ్‌స్టేషన్, టవర్ నిర్మాణ పనులను పరిశీలించి సబ్‌స్టేషన్‌లో అదనంగా ఏర్పాటు చేసిన 8ఎంవిఎ పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ గత ఏడాది వేసవికాలంతో పోల్చుకుంటే ఈఏడాది వేసవికాలం విద్యుత్ వినియోగం గణనీయంగా పెరిగిందన్నారు. రాబోవు వేసవికాలంలో విద్యుత్ వినియోగం రికార్డుస్థాయిలో పెరుగుతుందని అంచనా వేసినట్లు తెలిపారు. విద్యుత్ డిమాండ్ ఎంతగా పెరిగినా సరఫరాలో ఎటువంటి ఆటంకాలు లేకుండా చూడాలనే ప్రభుత్వ ఆదేశానుసారం ప్రకారం అందుకు తగిన ఏర్పాట్లు చేసే పనిలో అధికారులు, సిబ్బంది నిమగ్నమైనట్లు పేర్కొన్నారు. సమ్మర్ యాక్షన్ ప్లాన్ పేరుతో పనులను శరవేగంగా కొనసాగిస్తున్నామని, వినియోదారులకు ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీగా చర్యలు చేపట్టిన్లు తెలిపారు. కార్యక్రమంలో చీఫ్ ఇంజినీర్ అట్లూరి కామేష్, ట్రాన్స్‌కో చీఫ్ ఇంజినీర్ చిరంజీవులు, ట్రాన్స్‌కో సూపరింటెండింగ్ ఇంజినీర్ రాంజీ, మేడ్చల్ సూపరిం డెంట్ ఇంజినీర్ రవికుమార్, డిఈ, ఏఈ, సిబ్బంది పాల్గొన్నారు.

## భాషోత్సవంగా వాసిరెడ్డి గ్రంథాల పరిచయసభ



సభలో ప్రసంగిస్తున్న బిక్కికృష్ణ తదితర వక్తలు

**రవీంద్రభారతి, డిసెంబరు 16 ప్రభాతవార్త :**
తెలంగాణ భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో రాజావాసిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో జల్లి విద్యాధరరావు సభా నిర్వహణలో జరిగిన రాజావాసిరెడ్డి మల్లీశ్వరి రచించిన భాషా సాహిత్య పరిశోధనాత్మక గ్రంథాలు నుడిగుడి, ఒక్కపదం అర్థాలెన్నో పరిచయ సభకు విచ్చేసిన ఆయా గ్రంథాల పరిచయకర్తలు ఈ సభ భాషోత్సవంగా ఉందని అభివర్ణించారు. ఈ సభలో పరిచయకర్తలుగా సుప్రసిద్ధులు డా. నాళేశ్వరం శంకరం, డా. బిక్కి కృష్ణ, డా. బీరం సుందరరావు, డా. ఎ.కె.ప్రభాకర్, తాడి ప్రకాష్, ముదిగొండ సంతోష్, శాంతి నిర్మల పాల్గొని ఇంతవరకు ఎవ్వరూ వ్రాయనివిధంగా వినూత్నంగా వ్రాయపడిన తొలి గ్రంథాలైనా వీటి విలువను వివరించారు. ఒక పదాన్ని తీసుకుని ఆపదం పదాంశంగా, పదాంతంగా, పదాంత ధ్వనిగా ఉన్నప్పుడు మారే పదాలు, వాటి అర్థాలను, ఉపసర్గలు, ప్రత్యయాలతో మారే పదాలు. వాటి అర్థాలను సాహిత్యోదాహరణలతో వివరించబడిన గ్రంథం నుడిగుడి, నానార్థ పద వివరణాత్మక వ్యాససంపుటి ఒక్కపదం అర్థాలెన్నో గ్రంథం అన్నారు. ఈ పరిశోధనాత్మక గ్రంథాల రచించిన రాజావాసిరెడ్డి మల్లీశ్వరి కృషి అనితరసాధ్యం, అనిర్వచనీయం, అమోఘమని, భాషమీద ఆమెకున్న పట్టు రచనలో తెలుస్తుందని రచయిత్రిని ఎంతగానో ప్రశంసించారు. ఈ సందర్భంగా రాజావాసిరెడ్డి మల్లీశ్వరి రచించిన, శాంతినిర్మల గానంచేసిన తెలుగు గజళ్ళు ఆహుతుల్ని తన్మయుల్ని చేశాయి.

## కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి

**-ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**



**తుర్కయంజాల్, డిసెంబరు 16, ప్రభాతవార్త:** తుర్కయంజాల్ మున్సిపాలిటీలోని ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామని ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీలోని ఇంజాపూర్ 14, 24 వార్డు లలో పర్యటించి రూ. 2కోట్ల 91 లక్షల 30 వేల నిధులతో సీసీ రోడ్ల నిర్మాణం , అండర్ డ్రైనేజి పనులకు తుర్కయంజాల్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధ రాంరెడ్డి, వైస్ చైర్ పర్సన్ హరిత ధనరాజ్ గౌడ్, స్థానిక కౌన్సిలర్ బొక్క రవీందర్ రెడ్డిలతో కలిసి ఎమ్మెల్యే మాల్ రెడ్డి రంగారెడ్డి అండర్ డ్రైనేజీ పనులను సిసి రోడ్లను శంకుస్థాపనలు చేసి పూర్తయిన సిసి రోడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వార్డులలోని వివిధ కాలనీ అసోసియేషన్ సభ్యులతో మమేకమై కాలనీలలో సమస్యలు తెలుసుకుని వారి సమస్యలను తక్షణమే పూర్తి చేయాలని మున్సిపల్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ అమరేందర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, కౌన్సిలర్లు, కాలనీల అసోసియేషన్ సభ్యులు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరెంజ్ అవెన్యూ వెల్ఫేర్ అసోసియేషన్‌కు నూతన కమిటీ

**-కాలనీ అధ్యక్షురాలు, అల్లడి నవనీ**



**తుర్కయంజాల్ డిసెంబరు 16, ప్రభాతవార్త :**
తుర్కయంజాల్ మున్సిపాలిటీ ఏవి నగర్ 12వ వార్డులో ఆరెంజ్ అవెన్యూ కాలనీలో ఓనర్స్ హెల్పర్ అసోసియేషన్ నూతన కమిటీని కాలనీవాసులతో అల్లడి నవనీతను అధ్యక్షులుగా ఏకగ్రీవం ఎన్నుకోవడం జరిగింది. కమిటీ అధ్యక్షురాలు అల్లడి నవనిత మాట్లాడుతూ.... ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, చైర్పర్సన్ మల్ రెడ్డి అనురాధ రామ్ రెడ్డి, అధికారులు ప్రజా ప్రతినిధుల సహకారంతో కాలిని అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ , ఉపాధ్యక్షులు యం వెంకటరెడ్డి, జనరల్ సెక్రెటరీ పి ప్రణీత్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ డి వెంకటయ్య, కోశాధికారి సి రాము, కార్య నిర్వాహక సభ్యులు, టి నరేందర్, టి మోహన్, పి సంతోష్ కుమార్, టి ప్రకాష్ రెడ్డి, యస్ వెంకటేశ్వరరావు, జి వెంకటేష్,పి నరేష్, ఆర్ రోహిత్ కుమార్, యం బాల సతీష్, సిహెచ్ సంజయ్, ఎం ఆర్ రమేష్, జె వెంకటరెడ్డి, కే బాబురావు, కాలనీ పెద్దలు పుల్లగురం విజయనంద రెడ్డి,కొల్లూరు నిరంజన్ రెడ్డి, శశి, జనార్దన్ రెడ్డి, మల్లేష్ యాదవ్, శ్రీను కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## బుద్వేల్ రైల్వే స్టేషన్‌లో బస్‌స్టాప్ ఏర్పాటు చేయాలి

**-బస్సులు ఆపాలని బిజెపి నాయకుల వినతి**



డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేస్తున్న బిజెపి నాయకులు

**అత్తాపూర్ డిసెంబరు16,ప్రభాతవార్త :** బస్‌స్టాప్ లేక బస్సులు అపలేకపోతున్నారని ప్రజలకు ఇక్కట్లు రాకుండా ఆర్టిసి అధికారులు తక్షణమే చర్యలు చేపట్టాలని చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ నారగూడెం మల్లారెడ్డి పేర్కొన్నారు. సోమవారం రాజేంద్రనగర్ డిపో మేనేజర్‌ను మాల్లారెడ్డి ఆధ్వర్యంలో కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని బుద్వేల్ రైల్వే స్టేషన్ దగ్గర బస్‌స్టాప్ లేక సిటి నుండి వచ్చే బస్సులు ఇంటు శంషాబాద్ నుండి సిటి వెళ్లే బస్సులు అపలేక బస్తీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కావున వెంటనే బస్ స్టాప్ ఏర్పాటు బస్సులు అపే విధంగా చూడాలని వినతిపత్రం కోరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నల్లుట్ల జగన్, వినయ్ రెడ్డి,మాగాని శివ,తదితరులు పాల్గొన్నారు.

## అంజయ్యనగర్ పార్కు కబ్జాపై జోనల్ కమిషనర్‌కు ఆధారాలు అందించిన జనంకోసం

**-కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ భూమిని కాపాడాలని వినతి**




శేరిలింగంపల్లి అధికారులకు ఆధారాలను అందజేస్తున్న జనంకోసం అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కర్‌రెడ్డి

**గచ్చిబౌలి, డిసెంబరు 16 ప్రభాతవార్త**
గచ్చిబౌలి అంజయ్యనగర్‌లో కబ్జాకు గురవుతున్న జీహెచ్ఎంసీ పార్కు స్థలం విషయంలో పార్కుగా నిర్ధారించే పూర్తి ఆధారాలను శేరిలింగంపల్లి జీహెచ్ఎంసీ అధికారులకు అందజేసిన జనంకోసం స్వచ్ఛంద సంస్థ, కోట్లాది రూపాయల విలువైన పార్కును కబ్జాల బారి నుంచి కాపాడాలని కోరింది. ఈమేరకు సోమవారం ప్రజావాణిలో శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్, సర్కిల్ డిప్యూటీ కమీషనర్, సిటీ ప్లానర్, టౌన్‌పప్లానింగ్ ఏసిపిలను కలిసిన జనంకోసం అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కర్‌రెడ్డి పార్కుకు సంబంధించిన ఆధారాలను అందజేశారు. అంజయ్యనగర్ లే అవుట్‌తో పాటు 2013లో నాటి శేరిలింగంపల్లి తాహశీలార్ హైకోర్టుకు అందించిన అఫిటవిట్, గతంలో జీహెచ్ఎంసీ పార్కును అభివృద్ధి చేసిన ఆధారాలను కసిరెడ్డి భాస్కర్‌రెడ్డి అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా భాస్కర్‌రెడ్డి మాటాడుతూ ..శేరిలింగంపల్లి మండల పరిధిలోని గచ్చిబౌలి సర్వే నెంబర్లు 134లో గల అంజయ్యనగర్ బస్తీలో 1.20 ఎకరాల పార్కు స్థలం ఉందన్నారు. ఈ పార్కు స్థలంపై కొంతమంది కన్నేసి కబ్జా చేసేందుకు యత్నించారని, అంజయ్యనగర్‌కే చెందిన ఓ వ్యక్తి 2013లో హైకోర్టులో నెంబరు 36920/2013 రిట్ పిటిషన్ వేశారని తెలిపారు. సదరు కేసు హైకోర్టులో ప్రస్తుతం విచారణలో ఉందని, కానీ కేసు వేసిన వ్యక్తి కుమారుడు బిల్డర్ అవతారం ఎత్తి పార్కు స్థలాన్ని కబ్జా చేస్తున్నాడని వాపోయారు. కోట్లాది రూపాయల విలువైన పార్కు స్థలానికి నకిలీ పట్టాలు సృష్టించి, వాటి ద్వారా దొంగ రిజిస్ట్రేషన్లను చేయించుకున్నారని అన్నారు. జీహెచ్ఎంసీ అధికారులకు భారీ ఎత్తున ముడుపులు ముట్టజెప్పి నకిలీ డాక్యుమెంట్లతో భవన నిర్మాణ అనుమతులు తీసుకొని పార్కును యదేచ్ఛగా కబ్జా చేస్తున్నారని వాపోయారు. అంజయ్యనగర్ లేఅవుట్‌లో స్పష్టంగా పార్కును సూచిస్తుందని, 2013లోనే శేరిలింగంపల్లి తాహశీల్దార్ సదరు స్థలంలో పార్కు స్థలం అంటూ బోర్డులు పెట్టారని, హైకోర్టుకు సమర్పించిన అఫిడవిట్‌లోనూ ఇదే విషయాన్ని స్పష్టంగా చెప్పారన్నారు. గతంలో శేరిలింగంపల్లి సర్కిల్ అధికారులు సైతం సదరు స్థలంలో పార్కును అభివృద్ది చేసే పనులు చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు. కాగా జనంకోసం పిర్యాదుపై జోనల్ కమీషనర్ ఉపేందర్‌రెడ్డి సానుకూలంగా స్పందించారని, పార్కు కబ్జాపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారని భాస్కర్‌రెడ్డి తెలిపారు. పార్కు స్థలంలో ఇచ్చిన ఇంటి నెంబర్లను వెంటనే రద్దు చేయాలని అధికారులను ఆదేశించారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పార్కు స్థలాన్ని కబ్జాకు గురికాకుండా కాపాడాలని కోరారు.

## అన్నదానం చేయడం మానవతా ధర్మానికి అద్భుత ఉదాహరణ

**-తెలంగాణ వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత**



కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కలువ సుజాత, చిత్రంలో కౌటికె విఠల్, ఎర్రం విజయకుమార్ తదితరులు

**చిక్కడపల్లి, డిసెంబరు 16 ప్రభాతవార్త:**
ఆకలితో ఉన్న వారికి అన్నదానం చేయడం మానవతా ధర్మానికి అద్భుత ఉదాహరణ" అని తెలంగాణ వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కలువ సుజాత అన్నారు. ప్రఖ్యాత భారతీయ జీవిత బీమా ఏజెంటు, తన సేవా దృక్పథం ద్వారా అందరి మన్ననలు పొందిన కౌటికె విఠల్ ఆధ్వర్యంలో తన పాలసీదారుల జన్మదినోత్సవాలను ప్రత్యేకంగా జరుపుకోవడం ద్వారా ఒక నూతన ఆదర్శానికి నాంది పలికారు. సోమవారం ప్రముఖ పారిశ్రామికవేత్త ఎర్రం విజయకుమార్‌కు అభినందన సత్కార కార్యక్రమం కౌటికె విఠల్ ఆధ్వర్యంలో జరిగింది. ఇదే సభలో వెయ్యి మంది పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ జాతీయ నాయకులు చందా శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ, "తన పాలసీదారులపట్ల కౌటికె విఠల్ గారు చూపించే నిబద్ధత, సేవా తత్పరత ఇతరులకు ఆదర్శప్రాయంగా నిలుస్తోందని కొనియాడారు. కార్యక్రమంలో కౌటికె విఠల్ , ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ నాయకులు తెలంగాణ రాష్ట్ర కోశాధికారి శ్రీ వెంకటేశ్వర రావు, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రెసిడెంట్ శ్రీ నటుకుల గురు ప్రసాద్,కౌటికె ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

## శబరిమలై వేళ్లే అయ్యప్పస్వాములకు రైలు సబ్సిడీ ఇవ్వాలి



పూజలు నిర్వహించిన దృశ్యం

**చిక్కడపల్లి, డిసెంబరు 16 ప్రభాతవార్త:** బాగ్‌లింగంపల్లిలో సంతోష్‌రెడ్డి గురుస్వామి ఆధ్వర్యంలో ఆదివారం 18వ మహా పడి పూజ ఉత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్పస్వాములకు అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. మణికంఠ ఆశ్రమంలో జరిగే అన్నదాన కార్యక్రమంలో త్రినాథరావు గురుస్వామి నేతృత్వంలో పూజా కార్యక్రమం జరిగింది. పోలీసు అధికారుల సంఘం ఉపాధ్యక్షుడు రవీంద్రకుమార్, బిజెపి నేత జైపాల్‌రెడ్డి, మాధవరెడ్డి గురుస్వామి, వేణుగురుస్వామి, శంకర్ గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రవీంద్రకుమార్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం నుంచి శబరిమలై వేళ్లే అయ్యప్పస్వాములకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైల్ సబ్సిడి ఇవ్వాలని కోరారు. అంతేకాకుండా తెలంగాణ రాష్ట్రం తరుపున శబరిమలైలోని పంబా, స్వామి సన్నిదానంలో ప్రత్యేక అధికారులను నియమించాలన్నారు. తెలంగాణ నుంచి వేళ్లే స్వాములకు జనవరి 1 తేది నుంచి జనవరి 20వ తేది వరకు ఎలాంటి ఇబ్బందులకు కలుగుకుండా సహాయ సహాకారాలను అందించాలని ముఖ్యమంత్రి ఎనుములరేవంత్రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు విజ్ఞప్తి చేశారు.

## ప్రమాదవశాత్తు బిల్డింగ్‌పై నుండి పడి కూలి మృతి..

**కొంపల్లి, డిసెంబర్ 16, ప్రభాతవార్త**
ప్రమాదవశాత్తు బిల్డింగ్‌పై నుండి ఓ కూలి పడి మృతి చెందిన సంఘటన బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వెస్ట్ బెంగాల్‌కు చెందిన చందన్ దాస్ గత కొంత కాలంగా సింహపురి కాలనీ, బాచుపల్లిలో కుటుంబంతో కలిసి నివాసం ఉంటున్నాడు. ప్రగతి నగర్ కమాన్ సమీపంలో గల విటాలిటీ ఇంజనీరింగ్ కన్స్ట్రక్షన్ (విఈసి) అవాలన్ విస్టాస్ నందు చందన్ దాస్ అతని కొడుకు పుజా దాస్‌లు కూలి పని చేస్తు జీవనం సాగిస్తున్నారు. సోమవారం ఉదయం సుమారు 7 గంటలకు చందన్ దాస్ (55) అతని కొడుకు పుజా దాస్‌లు ఇద్దరు కలిసి విఈసి కన్స్ట్రక్షన్ నందు పని కొరకు వెళ్ళారు. 10వ అంతస్తు లోని ఫ్లాట్ నంబర్ 1007లో గోడలకు నీళ్ళు కొట్టడానికి చందన్ దాస్ వెళ్ళగా, అతని కుమారుడు గ్రౌండ్ ఫ్లోర్లో క్లీనింగ్ చేస్తున్నారు. ఉదయం సుమారు 10గంటల ప్రాంతంలో కన్స్ట్రక్షన్ బయట పెద్ద శబ్ధం రావడంతో పూజ దాస్ వెళ్ళి చూడగా, తన తండ్రి చందన్ దాస్ ప్రమాదవశాత్తు పదవ అంతస్తు నుండి క్రింద పడి తల, చెవి, ముక్కు భాగాలలో రక్తస్రావం కావడంతో స్థానికుల సహాయంతో బాచుపల్లిలోని మమతా హాస్పిటల్‌కు తీసుకెళ్ళారు. మెరుగైన వైద్యం కోసం గాంధీ హాస్పిటల్‌కు తరలించగా అక్కడ డ్యూటీ డాక్టర్ పరీక్షించి మృతి చెందినట్లు తెలిపారు. తన తండ్రి మరణానికి కారణం కన్స్ట్రక్షన్ వాళ్ళు సేఫ్టీ ప్రికాషన్స్ పాటించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారని, ఇంజనీర్, కన్స్ట్రక్షన్ బిల్డర్‌పై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరాడు. ఈ మేరకు బాచుపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరిస్తున్నాం : డిసి




**అత్తాపూర్ డిసెంబరు16,ప్రభాతవార్త :**
ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని రాజేంద్రనగర్ సర్కిల్ డిసి రవి కుమార్ పేర్కొన్నారు. సోమవారం రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయంలో జరిగి ప్రజావాణి కార్యక్రమంలో డిసి రవి కుమార్ టౌన్ ప్లానింగ్ విభాగానికి సంబంధించిన 2 ఫిర్యాదులను స్వీకరించారు.ఈ సందర్భంగా డిసి మాట్లాడుతూ....ప్రజావాణికి వచ్చిన ప్రతి ప్రజ సమస్యను పరిష్కరిస్తున్నామని ప్రతి ఒక్కరూ ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలని సర్కిల్ పరిధిలోని సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు.

## సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడతున్న హుసేనప్ప, ప్రణీత తదితరులు

**హైదరాబాద్, డిసెంబరు 16,ప్రభాతవార్త:**
సమగ్ర శిక్షలో వివిధ స్థాయిల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగుల డిమాండ్లను పరిష్కరించాలని తెలంగాణ సమగ్ర శిక్షణ ఉద్యోగుల సంఘం ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేసింది. ఈమేరకు సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జోగులాంబ జిల్లా ప్రెసిడెంట్ హుసేనప్పా, ఉమెన్ ప్రెసిడెంట్ పి.ప్రణీత, జనరల్ సెక్రటరీ గోపాల్ తదితరులు మీడియాతో మాట్లాడారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యగులందరిని రెగ్యూలరైజ్ చేయాలని అప్పటివరకు పేస్కేల్ అమలు చేయాలన్నారు. అలాగే ప్రతిఉద్యోగికి జీవిత భీమా 20లక్షలు, ఆరోగ్యభీమా 10లక్షల సౌకర్యం కల్పించాలన్నారు. అలాగే ప్రభుత్వం, విద్యాశాఖ నియామకాల్లో వెయిటెజ్ కల్పించాలని పిటిఐలను ఒకేషనల్ టీచర్లుగా పేరు మార్చాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో రవి, ఆసియా బేగం, ఎంఏ షమీ, మురళి, ఈరన్న తదితరుల పాల్గొన్నారు.

## పకడ్బందీగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే నిర్వహించాలి : డిసి



**అత్తాపూర్ డిసెంబరు16,ప్రభాతవార్త :**
ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పకడ్బంధిగా నిర్వహిస్తున్నామని డిసి రవి కుమార్ పేర్కొన్నారు.సోమవారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని బుద్వేల్‌లో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే కార్యక్రమాన్ని డిసి రవి కుమార్ పరిశీలించారు.ఈ సందర్భంగా డిసి మాట్లాడుతూ...సర్వేను పకడ్బందీగా చేపట్టి ఎలాంటి తప్పులు లేకుండా అర్హులకు ఇండ్లు వచ్చే విధంగా వివరాలను నమోదు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సర్వేయర్ ఎస్.యాదయ్య,టిఏ పాల్గొన్నారు.

## పంజగుట్ట పోలీసులు దురుసు ప్రవర్తన..

**-మాజీ ఎమ్మెల్యే అని చూడకుండా హేళన చేసిన పోలీసులు..**

**పంజగుట్ట, డిసెంబర్ 16 (ప్రభాతవార్త):**
మాజీ ఎమ్మెల్యే అని చెప్పిన ఓ మహిళా ప్రజా ప్రతినిధి పట్ల హేళనగా వ్యవహరించిన సంఘటన పంజగుట్ట పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. వివరాల ప్రకారం.. సనత్‌నగర్ మాజీ శాసనసభ్యురాలు కాట్రగడ్డ ప్రసూన సోమవారం పంజగుట్ట ప్రాంతంలో కారులో ప్రయాణం చేస్తున్నారు. ఈ సమయంలో ట్రాఫిక్ పోలీసులు కారు ఆపి చెక్ చేశారు. మీ కారుపై 3 వేల ఫైన్‌లు ఉన్నాయని చెప్పి కిందకి దిగి ఫైన్ చెల్లించాలని దురుసుగా ప్రవర్తించారు. నేను తెలుగుదేశం మాజీ ఎమ్మెల్యేను అని ఆమె చెప్పగా ఇంకెక్కడి తెలుగుదేశం అంటూ ఆమెను హేళన చేశారు. మహిళ అందులో ప్రజాప్రతినిధి అని చూడకుండా పోలీసులు ప్రవర్తించిన తీరుపట్ల ఆమె అసహనం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పే ఫ్రెండ్లీ పోలీసింగ్ అంటే ఇదేనా అని ఆమె ప్రశ్నించారు.



మందులు అందజేస్తున్న దృశ్యం

## వైద్య శిబిరం విజయవంతం

**కడ్తాల్, డిసెంబర్ 16, ప్రభాతవార్త :** కడ్తాల్ మండలం అన్మాస్‌పల్లి గ్రామంలో సోమవారం ఉప్పల చారిటబుల్ ట్రస్టు జర్పుల రాధాకృష్ణ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం. డాక్టర్ ఉప్పల అఖిల్ బృందం, కామినేని హాస్పిటల్ సహకారంతో నిర్వహించిన వైద్య శిబిరాన్ని స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల చారిట బుల్ ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్, మాజీ జెడ్పిటిసిజర్పుల దశరథ్ నాయక్, డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా, మాజీ వైస్ ఎంపీపీ బావండ్లపల్లి ఆనంద్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వివిధ రకాల జబ్బులతో బాధపడు తున్న 255, మందికి బిపి, షుగర్ పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. జోగు విర య్య, కృష్ణయ్య, గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షుడు మహేష్ యాదవ్ ,కంబాల రమేష్,ప్రేమ్ కుమార్,శ్రీను, కొప్పు కృష్ణ, పాండు, వగ్గ మహేష్, కృష్ణ, కిరణ్, ఉప్పల వెంకటేష్, అన్న మిత్రమండలి సభ్యులుపాల్గొన్నారు.

## సర్పంచ్ పెండింగ్ బిల్లుల పాపం బీఆర్ఎస్ సర్కార్‌దే

### డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి



**కడ్తాల్, డిసెంబర్ 16, ప్రభాత వార్త:** రాష్ట్రంలో సర్పంచ్ల పెండింగ్ బిల్లుల పాపం గత బీఆర్ఎస్ సర్కార్ దేనని డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు సర్పంచ్ ల పెండింగ్ బిల్లుల గురించి పట్టించుకోని అప్పటి ఆర్థిక మంత్రి హరీశ్ రావు,ఇప్పుడు అసెంబ్లీలో సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులపై మొసలి కన్నీరు కార్చడం, వాకౌట్ చేయడం హాస్యాస్పదంగా ఉందని మండిప డ్డారు. సోమవారం కడ్తల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయ కులతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సర్పంచ్‌ల పెండింగ్ బిల్లుల పాపం ముమ్మాటికి బీఆర్ఎస్ దేనని, బీఆర్ఎస్ పాలనలో సర్పంచ్లు చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు చెల్లించకుండా, పెండింగ్‌లో పెట్టి, సర్పంచ్‌ల ఆత్మహత్యలకు కారణ మైంది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని పేర్కొన్నారు. సమా వేశంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బీచ్యానాయక్, సింగిల్ విండో డైరెక్టర్ చేగూరి వెంకటేష్, మాజీ ఎంపీటీసీ అద్దాల రాములుగౌడ్, నాయకు లు రాములు ఉన్నారు.

## రంగారెడ్డి జిల్లా కార్యదర్శిగా రాములయ్య



జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన బొడ్డుపల్లి రాములయ్య

**తలకొండపల్లి,డిసెంబర్ 16, ప్రభాత వార్త:** తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్, రంగారెడ్డి జిల్లా ఆరవ మహాస భలు డిసెంబర్ 14,15 తేదీలలో షాద్నగర్ పట్టణంలో జరిగాయి.ఈ మహాసభలలో తలకొండపల్లి మండలం జడ్పీహెచ్ఎస్ గట్టు ఇప్పలపల్లి లో పని చేస్తున్న ఉపాధ్యాయులు బొడ్డుపల్లి రాములయ్య జిల్లా కార్యదర్శిగా, రాష్ట్ర కుటుంబ సంక్షేమ నిధి కౌన్సిల్ మెంబర్ గా మరియు జడ్.పి.హెచ్.ఎస్ తలకొండపల్లిలో పనిచేస్తున్న ఉపా ధ్యాయులు ఎం విష్ణుమూర్తి గారు ప్రచురణల కమిటీ జిల్లా కన్వీనర్ గా జిల్లా మరియు రాష్ట్ర కమిటీలకు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగ బలోపే తానికి మరియు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పాటు పడతామని తెలియజేశారు. విద్యా రంగానికి బడ్జెట్ కేటాయింపులు పెంచి ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడాలని, పెండింగ్లో ఉన్న బిల్లుల ను వెంటనే విడుదల చేయాలని, 317 జీవో సమస్యలను పరిష్క రించాలని, ఉద్యోగులకు రిటర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## వ్యక్తి ఆత్మహత్య

**తలకొండపల్లి,డిసెంబర్ 16, ప్రభాత వార్త:** మానసిక ఆరోగ్యం బాగాలేక వ్యక్తి అత్మహత్య చేసుకున్న సంఘటన చోటు చేసుకున్నది. తలకొండపల్లి ఎస్సై శ్రీకాంత్ తెలిపిన వివరాల మేరకు.. తలకొం డపల్లి మండలం చంద్రదాన గ్రామానికి చెందిన బంగారిగల్ల యాద య్య, వయసు (28) కి మూడు సంవత్సరాల క్రితం నిర్దవెల్లి గ్రామానికి చెందిన కావలి మమతతో వివాహం జరిగింది వారికి సంతానం లేదు. కొన్ని రోజుల నుండి యాదయ్యకు ఆరోగ్యం బాగా లేక బాధపడేవాడు. తేదీ 10న నాడు యాదయ్య అతని భార్యను అత్తగారింట్లో ఉంచి ఒక్కడే ఇంటికి వచ్చాడు. అదే రోజు రాత్రి అం దాజ 8 గంటల సమయంలో ఇంట్లో ఎవరు లేని చూసి పెట్రోల్ పోసుకొని నిప్పు అంటించుకున్నాడు.వెంటనే కుటుంబ సభ్యులు యాదయ్యని కలకుర్తి హాస్పిటల్ కి తీసుకొని వెళ్ళినారు. అక్కడ ఉన్న వైద్యుల సూచన మేరకు హైదరాబాదులోని గాంధీ హాస్పిటల్ లో అడ్మిట్ చేసినారు. చికిత్స పొందుతూ తేదీ 15 నాడు రాత్రి 8:30 గంటల సమయంలో చనిపోయాడు. మృతుని తమ్ముడు శ్రీకాంత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## దోమలో సదరం సర్టిఫికెట్లు పంపిణీ



**దోమ.డిసెంబర్ 16 ప్రభాతవార్త.** మండల పరిదిలోని దివ్యాంగులై ఉన్నవారు సదరం సర్టిపికెట్లతో లబ్దిపొందవచ్చుని దోమమండల పరిషత్ అబివృద్ధి అదికారి మహేశ్‌బాబు అన్నారు.దోమ మండల ములోని 11 మందికి సదరం దృవపత్రాలు మంజరుకాగ వారికి సోమవారం నాడు మండల మహిళా సమాఖ్య కార్యాలయ ములో లబ్దిదారులకు పత్రాలు అందజేశారు. ఈ సందర్బముగ ఆయన మాట్లాడుతూ జిల్లా గ్రామీణ అబివృద్ధి సంస్థ ద్వారా పత్రాలు వచ్చినందున లబ్దిదారులు సర్టిపికెట్లను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అనంతరం దోమ కస్తూరిబాగాంధీ బాలికల పాఠశాలను సందర్శించి విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. విద్యార్థులు క్షణికావేశం పనికిరాదని విద్యార్థులు అందరు సమన్వయముతో ఉండాలని విద్యార్థులకు ఎమైన సమస్యలు ఉంటే ఉపాద్యాయులకు తెలుపాలని సూచించారు. ఎంయివో వెంకట్,మండల మహిళా సమా ఖ్య అద్యక్షురాలు జ్యోతి,ఏపిఎం సురేశ్,మంజుల, అంజమ్మ, పాల్గోన్నారు.



ఆర్డిఓ చంద్రకళకు వినతి పత్రం సమర్పిస్తున్న ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్షుడు అరుణ్‌కుమార్

## నూతన వసతి గృహం మంజూరు చేయాలి

### ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్షుడు అరుణ్‌కుమార్

**చేవెళ్ళ, డిసెంబరు 16, ప్రభాతవార్త** బాలికల కళాశాల విద్యార్దులకు నూతన వసతి గృహంను మంజూరు చేయాలని ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్షుడు అరుణ్‌కుమార్ డిమాండ్ చేశారు.చేవెళ్ల మండల కేంద్రంలో కళాశాల బాలికలకు నూతనంగా వసతి గృహలను మంజూరు చేయాలని ఎస్ఎఫ్ఐ అద్వర్యంలో సోమవారం విద్యార్దులతో ర్యాలీ నిర్వహించి, చేవెళ్ల ఆర్డిఓ చంద్రకళకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్షుడు అరుణ్‌కుమార్ మాట్లాడుతూ 2018 సంవత్సరంలో చేవెళ్లకు ఎస్సీ బాలికల, బాలుర వసతి గృహాలు మంజూరు చేశారని,కాని ఇప్పటి వరకు భవనా లను నిర్మించలేదన్నారు.కళాశాల భవనాలు అద్దెభవనాల్లో కొనసాగుతున్నాయని,అద్దె భవనాల్లో కొనసాగుతున్న కళాశాల వసతి గృహలను ఇతర ప్రాంతాలకు తరలించేందుకు సాంఘిక సంక్షేమ శాఖ చేవెళ్ల డివిజన్ అదికారి వెంకట్ ప్రయత్నా లు చేస్తున్నారన్నారు.విద్యార్దుల సమస్యలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం నూతన వసతి గృహలను మంజూరు చేయాల న్నారు. ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి శ్రీనివాస్, మొయినాబాద్ మండల అద్యక్షుడు చరణ్‌గౌడ్, నాయకులు అనిల్ కుమార్, నవీన్, శివయాదవ్, సందీప్, ఆసిఫ్, విద్యార్దులు తదితరులు పాల్గోన్నారు.

## ప్రతి ఒక్కరూ భక్తి మార్గాన్ని పెంపొందించుకోవాలి

### ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



అయ్యప్ప దేవాలయంలో పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే శంకర్

**నందిగామ డిసెంబర్ 16 ప్రభాతవార్త** ప్రతి ఒక్కరూ భక్తి మార్గాన్ని పెంపొం దించుకోవాలని షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.సోమవారం నందిగామ అయ్యప్ప స్వామి దేవాలయంలో మాజీ ఎంపీటీసీ 2 కొమ్ము కృష్ణ స్వాములకు అన్న ప్రసాద వితరణ చేశారు. సోమవారం ఉదయంఎమ్మెల్యే అసెంబ్లీ వెళ్తూ అయ్య ప్ప స్వామి దేవాలయంలో పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తి మార్గం ద్వార సంపూర్ణ ఆరోగ్యంతో పాటు సకల శుభాలు కలుగుతాయి అన్నా రు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, ఉమ్మడి మండలాల మాజీ ఎంపీపీ ఏం శివశంకర్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగ నరసిం హులు, మాజీ ఎంపీటీసీ దేపల్లె కుమార్ గౌడ్, నాయకులు దేపల్లె అశోక్ గౌడ్, తుమ్మల నర్సింలు యాదవ్, చించేటి కృష్ణ, కొమ్ము పద్మ , కొమ్ము సాయి, కొమ్ము గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వామికి పూజలు



అయ్యప్ప స్వామి పూజలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

**షాద్‌నగర్, డిసెంబరు 16 ప్రభాతవార్త :** షాద్‌నగర్ పట్టణంలోని శ్రీ శివమారుతీ గీతా అయ్యప్ప మందిరం అయ్యప్ప నామస్మరణతో మార్మోగింది. అయ్యప్ప స్వాములు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. పలువురు భక్తులు వారి వారి మొక్కలను తీర్చుకున్నారు. అయ్యప్ప భక్తుల కోసం నిర్వహించే నిత్య అన్నవితరణ కార్యక్రమంలో భాగంగా సోమవారం షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ అయ్యప్ప భక్తులకు బిక్షను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ ప్రతియేటా వేలాది మంది అయ్యప్ప భక్తులకు నిత్యం అన్న వితరణ కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయ మన్నారు. దాతలు స్వచ్ఛందంగా ముందుకు రావడం పట్ల వారుసంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్, మాజీ సహకార యూనియన్ చైర్మన్ రాజావరప్రసాద్, వెంకట్‌రాంరెడ్డి, రేటికల్ నందీశ్వర్, రఘునాథ్ యాదవ్, చెట్ల నరసింహ్మా, లక్ష్మీ నరసింహ్మా రెడ్డి, చింటు, సిద్దల శ్రీనాథ్, సత్యనారాయణ, గుండు అశోక్, నవీన్, సందీప్ సింగ్, గుడ్డు యాదవ్, శీలం శ్రీకాంత్, తమకొండ రాజశేఖర్, కావలి అశోక్ యాదవ్, నవీన్, నార్ల శ్రీనివాస్, రాఘవేందర్ గౌడ్, సాయి తేజ, జగన్ తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా అయ్యప్పస్వామి మహా పడిపూజ

### హాజరైన షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



మహా పడిపూజలో పాల్గొన్న షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**షాద్‌నగర్, డిసెంబరు 16 (ప్రభాతవార్త) :** షాద్‌నగర్ పట్టణంలోని శ్రీ శివమారుతి గీతా అయ్యప్ప మందిరంలో ఆదివారం రాత్రి అయ్యప్ప స్వామి మహా పడిపూజను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అయ్యప్ప స్వామి భక్తులు, ప్రజలు భారీ సంఖ్యలో తరలిరావడంతో షాద్‌నగర్ పట్టణం భక్తజన సంద్రంగా మారింది. అయ్యప్ప స్వాముల శరణుఘోషలు, భక్తి పాటలతో శివమారుతి దేవాలయం మార్మోగింది. కీర్తిశేషులు సతీషన్ నాయర్ గురుస్వామి కుమారుడు గిరీష్ సతీషన్ గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ ఘనంగా నిర్వహించారు. ఈ మహా పడిపూజ కార్యక్రమంలో షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు విశ్వం, నేతలు, అగ్గనూరు బసవేశ్వర్, అందె మోహనన, చెంది తిరుపతి రెడ్డి, కుమారస్వామి గౌడ్, అశోక్ గౌడ్, దేవాలయ కమిటీ అధ్యక్షుడు ఆంజనేయులు, కృష్ణయ్య, వేణుగోపాల్, బసప్ప, శరత్ చంద్రబాబు, వెంకట రాంరెడ్డి, ప్రతాప్ రెడ్డి, నందీశ్వర్, హరిజీవన్, రమేష్ గౌడ్, వీర మల్లేష్, ప్రవీణ్, ముత్యాలు, రవి గౌడ్, సాయి వంశీ, ప్రదీప్, అయ్యప్ప భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు రామానుజన్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

### -ఇల్లూరి క్రాంతికుమార్

**కొడంగల్,డిసెంబర్ 16ప్రభాతవార్త** గణిత శాస్త్రజ్ఞులు రామానుజన్‌ను ఆదర్శంగా తీసుకొని గణితంలో విద్యార్దులు రాణించాలని పాఠశాల ప్రధానోపాద్యాయులు ఇల్లూరి క్రాంతికుమార్ అన్నారు.సోమవారం మండల పరిధిలోని హుస్సేన్‌పూర్ ప్రాథమిక పాఠశాలలో గణిత మేళా నిర్వహించారు.విద్యార్దులు గణిత చార్టులు నమూనా పరికరాలను ప్రదర్శించారు.విద్యార్దులకు గణిత క్విజ్,ఉపన్యాస పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.కార్యక్రమంలో ఉపాద్యాయురాలు సంధ్య, విద్యార్దులు పాల్గొన్నారు.



ఎంపీడీవోకు వినతి పత్రం అందజేస్తున్న కారోబర్లు

## చలో హైదరాబాద్‌ను జయప్రదం చేయండి

### మండల కారోబార్ల సంఘం అధ్యక్షుడు జటావత్ శ్రీను నాయక్

**నందిగామ డిసెంబర్ 16 ప్రభాతవార్త** ప్రభుత్వాలు మారిన.. పాలకులు మారిన మా తలరాతలు మారడం లేదని ఈనెల 17వ తేదీన హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద జరగనున్న కారోబార్ల (బిల్ కలెక్టర్లు) సమావేశాన్ని జయప్రదం చేయాలని నందిగామ మండల కారోబార్ల సంఘం అధ్యక్షుడు జటావత్ శ్రీనునాయక్ పిలుపుని చ్చారు. ఈ విషయమై సోమవారం నందిగామ ఎంపీడీవో సుమతికి వినతి పత్రం అందజేశారు.రెండవ పిఆర్సి పరిధిలోకి గ్రామపంచాయతీ సిబ్బందిని తీసుకురావా లని, జీవోనెంబర్ 60 ప్రకారం వేతనాలు కేటగిరీల వారిగా చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం పంచాయతీ సిబ్బందిని అం దర్నీ పర్మినెంట్ చేయాలని, కనీస వేతనాలు అమలు చేయాలని తదితర డిమాం డ్లను పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కారోబర్లు లింగం, శ్రీను, సురేష్, కేశవ్, శ్రీను, మల్లేష్, బాల్ రెడ్డి ,రాజు, సిద్దు, మహేందర్, ప్రవీణ్, కృష్ణ, భీమేష్, సిపిఎం నాయకులు బీసీ సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

## రాంపూర్ దేవస్థానంలో భజన పోటీలు



రాంపూర్ దేవాలయంలో భజన బృందాన్ని సన్మానించిన దృశ్యం

**తలకొండపల్లి డిసెంబర్ 16 ప్రభాతవార్త** తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ఆలయంలో ఆదివారం రాత్రి భజన పోటీలు నిర్వహించారు. ప్రతి ఏటా నిర్వహించే బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహించిన భజన పోటీలకు చుట్టుపక్కల గ్రామాల భజన భక్తుధారులు అధిక సంఖ్యలో హాజరైనారు. ఈ సందర్భంగా జరిగిన భజన పోటీలలో చంద్ర దాన గ్రామానికి చెందిన సీతారామ భజన మండలి మొదటి బహుమతి గెలుచుకోగా కేశంపేట మండలం లే మామిడి గ్రామానికి చెందిన భర్త బృందం రెండో బహుమతి గెలుచుకున్నారు. వీరందరికీ దేవాలయ కమిటీ పవన్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయం లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి మరింత అభివృద్ధి చేయనున్నట్లు ఆయన చెప్పారు. దేవాలయంలో సమీపంలో నూతనం గా భక్తులందరికీ ఉపయోగకరంగా కోనేరు నిర్మించడం పట్ల వివిధ గ్రామాల ప్రజలు ఆనందం వ్యక్తపరిచారు. అనంతరం భక్త బృందావనం సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీకి వెళ్లిన షాద్‌నగర్ బీజేపీ నాయకులు



ఢిల్లీకి బయల్దేరిన నాయకులు

**షాద్‌నగర్, డిసెంబరు 16 (ప్రభాతవార్త) :** దేశ రాజధాని ఢిల్లీలో జరిగే శీతాకాల పార్లమెంటు సమా వేశాల్లో పాల్గొనే పలువురు కేంద్ర మంత్రులు, ఎంపీలను కలిసేందుకు షాద్‌నగర్‌కు చెందిన బీజేపీ నాయ కుడు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందె బాబ య్య, బీజేవైఎం రాష్ట్ర నాయకుడు వంశీ కృష్ణలు బయల్దేరినట్లు సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు.

## పాఠశాలను సందర్శించిన విద్యాధికారి



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న విద్యాధికారి హరిలాల్

**బొంరాస్‌పేట్,డిసెంబర్16,ప్రభాతవార్త :** ఆకస్మికంగా పాఠశాలను సందర్శించి విద్యార్థులతో కలిసి భోజనం చేసిన బొంరాస్‌పేట్ మండల విద్యాధికారి హరిలాల్. మండల పరిధిలోని టేకులగడ్డతాండ పాఠశాలను సోమవారం విద్యాధికారి హరిలాల్ సందర్శించి విద్యార్థులతో తెలుగు,ఆంగ్లం సబ్జెక్టులతోపాటు ఎల్ఎస్ఆర్‌డబ్ల్యు, చదవడం,రాయడం గణితంలో చతుర్విధ ప్రక్రియలను పరిశీలించడం జరిగిందన్నారు.విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనంకు సంబంధించిన వస్తుసామాగ్రి,బియ్యం,కూరగాయలు నాణ్యతను పరిశీలించారు.ప్రతి రోజు మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలన్నారు.మొదటి కమిటీ సభ్యులు,ఉపాధ్యాయులు పరిశీలించి విద్యార్థులకు అందించాలని సూచించారు. ప్రభుత్వం ఈ నెల 18వ తేది నుండి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థు లకు ఉదయం సమయంలో అల్పాహారం అందించనున్నట్లు వారు తెలిపారు.ఆ కార్యక్రమంలో ఎచ్ఎం గోపాల్,మాజీ ఉపసర్పంచ్ శంకర్‌నాయక్, జెమినీబాయి, బుజ్జిబాయి,సేవ్యానాయక్ తదితరులు పాల్గోన్నారు.

## అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలి

### సహకార సంఘం డైరెక్టర్ మక్కపల్లి స్వరూప శ్రీనివాస్

**యాచారం, డిసెంబర్16, ప్రభాత వార్త** తెలంగాణ ప్రభుత్వం అర్హులైన నిరుపేద లకు ఇందిరమ్మ ఇండ్లు కెటాయించి ఆదుకోవాలని మేడివల్లి సహకార సంఘం డైరెక్టర్ మక్కప ల్లి స్వరూప శ్రీనివాస్ అన్నారు. సోమవారం యాచారం మండల కేంద్రంలో అమే మాట్లాడుతూ.. ప్రభుత్వం ఇండ్లు ఇస్తుందని గ్రామాల్లోని పేదలు ఎంతో ఆశగా ఎదురు చూస్తున్నారని అన్నారు. గ్రామాల్లో అధికారులు సర్వేలు నిర్వహించారు. ఇందిరమ్మ కమిటి లను కూడా గ్రామాల్లో వేశారు నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని అమె కోరారు. ఒకే ఇంట్లో ముగ్గురు, నల్గురు అన్నదమ్ములున్నారు. పెండ్లిలు అయి కావురం చేస్తున్నారు. ఇండ్లు లేక ఇరుకు గదుల్లో జీవనం సాగిస్తు న్నారు. అలాంటి వారిని గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు కెటాయించాలని అన్నారు. ఇంటి స్థలం సైతం కెటాయించి ఇండ్లు నిర్మించి ఇస్తే నిరుపేదలను అదుకున్న వారవుతారని అన్నారు. కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంపై గ్రామాల్లో పేదలు ఎన్నో ఆశలు పెట్టుకొని జీవనం సాగిస్తున్నారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పని చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. అధికారులు, రాజకీయ ఒత్తిడులకు గురి కాకుండా నిజమైన అబ్దిదారులకు న్యాయం చేయాలని అమే కోరారు

## పశువులకు వ్యాధి నిరోధక టీకాలను ఇప్పించాలి

**షాబాద్, డిసెంబర్ 16, ప్రభాతవార్త :** పశువులకు వ్యాధి నిరోధక టీకాలను ఇప్పించాలని రేగడిదోస్వాడ పశువైద్యాధికారి చంద్రశేఖర్‌రెడ్డి అన్నా రు. షాబాద్ మండల పరిధిలోని మద్దూర్ గ్రామంలో సోమవారం పశువైద్య శిబిరం నిర్వహించి పశువులకు గర్బకోశ వ్యాధి నివారణ, నట్టల నివారణ టీకాలను వేశారు. సుమారు 100పశువులకు వైద్య చికిత్సలు నిర్వహించచి, మందులు ఇచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ముందస్తుగా పశువులకు వ్యాది నిరోధక టీకాలు వేయిం చి ఆరోగ్యంగా ఉండేలా చూడాలని రైతులకు సూచించారు. ఈకార్యక్రమంలో వైద్యసిబ్బంది, రైతులు తదితరులు ఉన్నారు.

## 16వ రోజుకు చేరిన రిలే నిరాహారదీక్షలు

**ఘట్‌కేసర్, డిసెంబర్ 16, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌లో రైల్వేవంతెన పూర్తి చేసేంతవరకు నిరాహారదీక్షలు కొనసాగుతాయని జేసీసీ కన్వీనర్ మారం లక్ష్మారెడ్డి అన్నారు. ఘట్‌కేసర్‌లో రైల్వేగేటు వద్ద చేపట్టిన రిలే నిరాహారదీక్షలు సోమవారంతో 16వ రోజుకు చేరాయి. ఘట్‌కేసర్ మున్సిపల్ 1వ వార్డు కౌన్సిలర్ చందుపట్ల వెంకట్‌రెడ్డితో పాటు ఆవార్డు నాయకులు జి.బాబురావు, హెచ్.సురేశ్, జె.శ్రీధర్, బొక్క ముత్యంరెడ్డి, మొల్గురం జంగయ్యలు దీక్షలో కూర్చున్నారు. వంతెన నిర్మాణం పూర్తయ్యేవరకు నిరసన కార్యక్రమాలను కొనసాగిస్తామని వారు స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి, మాజీ ఎంపిటిసి చిల్కూరి గోపాల్‌రెడ్డి, సహకార సంఘం మాజీ చైర్మన్ సార శ్రీనివాస్‌గౌడ్, డైరెక్టర్ రేసు లక్ష్మారెడ్డి, జేసీసీ సభ్యులు బచ్చు ప్రమోద్‌గుప్త, అల్లు కమలాకర్, బచ్చు నగేశ్‌గుప్త, ఎం.ఎ.ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

## గల్లంతైన యువకుడి మృతదేహం లభ్యం

**ధారూరు,డిసెంబర్ 16, ప్రభాతవార్త:** కాగ్న నది కాలువలో మునిగి గల్లంతైన యువకుడి మృతదేహం సోమవారం లభ్యమైంది. వివరాల్లోకి వెళ్తే..మండల పరిధిలోని దోర్నాల ధారూర్ స్టేషన్ గ్రామాల మధ్య ఉన్న మెథడిస్ట్ క్రిస్టియన్ చర్చ్‌కు దైవదర్శనానికి వచ్చిన యువకుడు స్నానం చేయడానికి వెళ్లి గల్లంతైన విషయం తెలిసిందే. కాగా సోమవారం మృతదేహాన్ని చర్చి పక్కన ఉన్న కాగ్న నది కాలువలో నుంచి వెలికితీశారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వికారాబాద్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతుడి తండ్రి శరత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వేణుగోపాల్‌గౌడ్ తెలిపారు.

## సర్పంచుల తరపున అసెంబ్లీలో గలమెత్తిన హరీష్ రావుకు కృతజ్ఞతలు

**కడ్తాల్, డిసెంబర్ 16, ప్రభాత వార్త:** అసెంబ్లీ సాక్షిగా సోమవారం సర్పంచుల సమస్యలపై గలమెత్తిన మాజీ ఆర్థిక శాఖ మంత్రివర్యులు హరీష్ రావుకు రాష్ట్ర సర్పంచుల సంఘం తరపున అధ్యక్షుడు గూడూరు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి మరియు ప్రధాన కార్యదర్శి ప్రణీల్ చందర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కరోనా క్లిష్ట సమయంలో ప్రాణాలను సైతం లెక్క చేయక ఎంతో కష్టపడి, గ్రామాలలో వివిధ అభివృద్ధి పనులు చేసి దేశవ్యాప్తంగా తెలంగాణ పల్లెలకు గుర్తింపు తీసుకొచ్చిన సర్పంచులకు పెండింగ్ బిల్లులు చెల్లించక,రాష్ట్ర వ్యాప్తంగా సర్పంచులను నానా ఇబ్బం దులు పెడుతున్న ప్రభుత్వాన్ని అసెంబ్లీ సాక్షిగా నిలదీసి సర్పం చులకు అండగా నిలబడిన ప్రతిపక్షానికి మరియు నాయకులకు కృతజ్ఞతలు. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని పెండింగులో ఉన్న గ్రామ పంచాయతీల బకాయిలను వెంటనే విడుదల చేయాలి లేని పక్షంలో రాబోయే రోజులలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది. బిల్లులు అందక ఆత్మహ త్యలు చేసుకున్న సర్పంచుల కుటుంబాలను ఈ ప్రభుత్వం వెంట నే ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. సర్పంచుల నిరసన కార్యక్రమాలకు ప్రభుత్వం భయపడి సర్పంచులను ఎక్కడికక్కడ అరెస్టు చేసి నిర్బంధించడం హేయమైన చర్య, వెంటనే వారిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం.

## ఉపాధ్యాయ వృత్తి ఎంతో కీలకం



బదిలీపై వెళ్లిన, నూతనంగ వచ్చిన ఉపాధ్యాయులకు సన్మాణం చేసిన ఉపాధ్యాయులు

**జిల్లెడు చౌదరిగూడ, డిసెంబర్ 16,(ప్రభాతవార్త):** భావి తరలాకు బాటలు వేసేందుకు సామాన్యులను సైతం సైనికులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో కీలకమైందని చౌదరిగూడ కాంప్లెక్స్, ప్రధానోపాధ్యాయురాలు సునీత అన్నారు. సోమవారం చౌదరిగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడుకోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలో పని చేసి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు, నూతనంగ మండలంలో పని చేసేందుకు వచ్చిన ఉపాధ్యా యులకు సన్మాణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు శాలువాలు, పూల మాళలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సునీత మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఎంతో భాధ్యతయుతంగ విధులు నిర్వహిస్తారని అన్నారు. విద్యార్థులను ప్రయోజకులుగా మార్చేందుకు ఎంతో కృషి చేస్తారని ఆమె పెర్కోన్నారు. సమాజంలో మంచి గుర్తింపు సంపాదదించుకునే వ్యక్తులు ఉపాధ్యాయులు మాత్రమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణారెడ్డి, నీలామౌల్‌నాయక్, మహెష్, శేఖర్‌గౌడ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## కరెంట్ తీగలు తగిలి గడ్డివాము దగ్ధం

**పరిగి డిసెంబర్ 16 ప్రభాతవార్త :** పరిగి మండల పరిధిలోని నస్కల్ గ్రామానికి చెందిన ఓ రైతు ట్రాక్టర్లో గడ్డివాము తరలిస్తుం డగా తక్కువ ఎత్తులో ఉన్నటువంటి కరెంటు తీగలు తగిలి గడ్డివాము పూర్తిగా దగ్ధమైనది. ఫైర్ ఇంజన్ సహాయంతో మంటలు ఆర్పే ప్రయత్నం చేశారు.. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం కరెంటు తీగలు తక్కువ ఎత్తులో ఉన్నాయని , పలు మార్లు విద్యుత్ శాఖ అధికారులకు తెలియజేసిన పట్టిం చుకో వట్లేదని, ఇప్పటికైనా చర్యలు చేపట్టాలని తెలిపారు.

## చిన్ననాటి మిత్రుడికి సన్మానం



అలీంను సన్మానిస్తున్న స్నేహితులు

**షాద్‌నగర్, డిసెంబరు 16 ప్రభాతవార్త :** షాద్‌నగర్ పట్టణానికి చెందిన అలీం 2018, 2020 బ్యాచ్‌లలో టీజీపీఎస్ కానిస్టేబు ల్‌గా ఎంపికై తిరిగి 2024 బ్యాచ్‌లో సైబరాబాద్ ఏఆర్ కానిస్టేబుల్‌గా ఎంపికైన సందర్భంగా ఆయన చిన్ననాటి స్నేహి తులు ఘనంగా సన్మానించారు. తమ మిత్రుడు వృద్ధిలోకి రావడం పట్ల వారు సంతోషం వ్యక్తం చేశారు. అలీంను సన్మానించిన వారిలో ఆయన స్నేహితులు లింగారెడ్డిగూడ డిప్యూటీ సర్పంచ్ నరేందర్ రెడ్డి, ఫకీర్ పాష, నీరటి వాసు, మల్లేష్, వీరేష్ గౌడ్, రవి యాదవ్, యాదయ్య, ఖదీర్, జీ తెలుగు రిపోర్టర్ ఖాజాపాష (లడ్డు), రవి గౌడ్, హరీశ్వర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు టెన్నిస్ క్రికెట్‌లో 3వ స్థానం




**షాద్‌నగర్, డిసెంబరు 16 ప్రభాతవార్త :** ఈనెల 14, 15వ తేదీల్లో వరంగల్‌లో నిర్వహించిన టీ10 తెలంగాణ టెన్నిస్ క్రికెట్ టోర్నమెంటులో రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణంలోని శాస్త్ర పాఠశాల విద్యార్థులు 3వ స్థానం దక్కించుకున్నారు. అనంతరం వచ్చే ఏడాది జనవరిలో లక్నోలో జరిగే జాతీయ స్థాయి ఆటల పోటీలకు శాస్త్ర పాఠశాలకు చెందిన ప్రణీత్, వినీత్, సాయి వర్షిత్‌లు ఎంపికైనట్లు పాఠశాల యాజమాన్యం పేర్కొంది. జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించిన విద్యార్థులను శాస్త్ర పాఠశాల ప్రిన్సిపల్ నరేంద్ర రాయ్, పీఈటీ కర్ణాకర్, ఉపాధ్యా యులు తదితరులు అభినందించారు.



డప్పు కళాకారుడు గడ్డం ఈశ్వర్‌కు ఆర్థిక సహాయం అందజేస్తున్న బిఎల్‌ఎం ఫౌండేషన్ అధ్యక్షులు బోడ చంద్రప్రకాష్

## డప్పు కళాకారునికి ఆర్థిక సాయం

**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 16, ప్రభాతవార్త :** అనారోగ్యంతో ఇటీవల మృతి చెందిన డప్పు కళాకారుడు గడ్డం ఈశ్వర్‌కు బిఎల్‌ఎం ఫౌండేషన్ అధ్యక్షులు బోడ చంద్రప్రకాష్ అండగానిలిచారు. ఈశ్వర్ కుటుంబం ఇబ్బందులు ఎదుర్కుంటున్నారనే విషయాన్ని తెలుసుకున్న బిఎల్‌ఎం ఫౌండేషన్ అధ్యక్షులు బోడ చంద్రప్రకాష్ నిత్యావసర సరుకులతో పాటు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈశ్వర్ కుటుంబానికి ఏలాంటి ఇబ్బందులు ఉన్నా అండగా ఉంటానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ ఉద్యమ నాయకులు కొంకని విజయ్ కుమార్, శివరాల కృష్ణ తదితరులున్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల ఆందోళన

**గౌరవవేతనం, గుడ్ల బిల్లులు వెంటనే విడుదల చేయాలి**



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద మధ్యాహ్నభోజన కార్మికులకు గౌరవవేతనం, గుడ్ల బిల్లులు అందక ఆందోళన వ్యక్తం చేసిన దృశ్యం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబరు 16, ప్రభాతవార్త**

మధ్యాహ్న భోజన కార్మికులకు గౌరవవేతనాలు, గుడ్ల బిల్లులు ప్రభుత్వం వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో మధ్యాహ్నభోజన కార్మికులు ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో ప్రజావాణి సందర్భంగ హాల్‌లోకి మధ్యాహ్నభోజన కార్మికులు, సిఐటియు నాయకులు చేరుకుని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేసి మధ్యాహ్నభోజన కార్మికులకు గౌరవవేతనాలు చెల్లించాలని, గుడ్ల బిల్లులు కూడ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ, అదే విధఃగ తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద ఆ కార్మికులు ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ప్రభుత్వం సమస్యలను పరిష్కరించాలని మొరపెట్టుకున్నారు. అయితే రాష్ట్ర వ్యాప్తంగ ఈ నెల 16,17తేదీల్లో పాఠశాలల్లో మధ్యాహ్నభోజనం వంటను బంద్ పెట్టి జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల వద్ద కార్మికులు ఆందోళన వ్యక్తం చేయటం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగ మధ్యాహ్నభోజన కార్మికులు పలువురు పేర్కొంటూ మధ్యాహ్న భోజన కార్మికులకు ఇచ్చే గౌరవవేతనాలు, విద్యార్థులకు ఇచ్చే మెనూ చార్జిలు పెండింగ్‌లో ఉన్నాయని, నెలల తరబడిగా బిల్లులు రాకపోవటంతో అప్పులు చేసి పెట్టుబడి పెట్టి వంటలు చేసి విద్యార్థులకు మధ్యాహ్నభోజనం అందించాల్సి వస్తుందన్నారు. తెచ్చిన అప్పులకు వడ్డీలు చెల్లించలేని పరిస్థితి ఉండి ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో అందించిన వాటికే బిల్లులు రాలేదని, పైగా రాగి జావ ఇవ్వాలని, బిల్లులు రాకపోయినా విద్యార్థులకు వంట చేసి పెట్టాలని వత్తిడి చేస్తున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. బిల్లులు విడుదల చేయకుండా వంటలు ఎలా చేస్తామని, ప్రభుత్వం కల్పించుకుని వెంటనే పెండింగ్ బిల్లులను క్లియర్ చేయాలని కోరుతున్నట్లు వారు పేర్కొన్నారు. కార్మికుల జీతాలు పెరగకపోగా నెలల తరబడిగా వేతనాలు అందటం లేదని, బడ్జెట్‌తో పాతమెనూకే సరిపోవటం లేదని మెనూ చార్జిలు పెంచాలని, కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మెనిఫేస్టోలో చేర్చిన విధంగ మధ్యాహ్న భోజన కార్మికులకు నెలకు 10వేల రూపాయల గౌరవవేతనాన్ని ప్రభుత్వం చెల్లించాలని వారు కోరారు. పెరిగిన ధరలకు అనుగుణంగ మెనూ చార్జిలు పెంచాలని వారు కోరారు. స్కూల్స్‌కు వంట గ్యాస్ సిలిండర్లు ఇవ్వాలని, అవసరమైన మేరకు వంట గ్యాస్‌ను సరఫరా చేయాలని, కార్మికులకు గుర్తింపు కార్డులు ప్రభుత్వమే ఇవ్వాలని వారు కోరారు. ప్రమాద భీమా, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, ఎలాంటి షరతులు లేకుండ బ్యాంకు ద్వారా రుణాలు ఇవ్వాలని మధ్యాహ్న భోజన కార్మికులు కోరారు. మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ యూనియన్ సిఐటియు నాయకులు ఉన్నికృష్ణన్, మధ్యాహ్న భోజన కార్మిక నాయకురాలు కె.సుజాత, వి.అరుణ, ఆర్.రత్న, జి.లత, కె.భాగ్యమ్మ, ఎస్.మమత, సి.ప్రేమలత, విజయ, బాలమణి, మంజుల, జి.సుశీల, పలువురు కార్మికులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్ ప్రారంభం



విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్ ప్రారంభిస్తున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి బోడి వెంకట్‌రెడ్డి

**దౌల్తాబాద్, డిసెంబర్ 16, ప్రభాతవార్త:** దౌల్తాబాద్ మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాల వాద్యార్థులకు హరేకృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి బోడి వెంకట్‌రెడ్డి సోమవారంరోజు ప్రారం భించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు నాణ్యమైన అల్పాహారం అందించే దుకు ముందుకు వచ్చిన హరేకృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ సేవలను వారు కొనియాడారు. కొడంగల్ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న 312 ప్రభుత్వ పాఠశాలలో 2వేల మంది విద్యార్థులకు అల్పాహారన్ని అందించడం మంచి పరిణామానికి నిదర్శనం అని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మంజుల దస్తప్ప, మాజీ ఉప సర్పంచ్ కురుమని సరోజా కృష్ణ, కాంప్లెక్స్ హెచ్ఎం శ్రీహరిరెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐని సన్మానించిన భీమ్ ఆర్మీ అధ్యక్షులు

**మనూర్, డిసెంబరు 16, ప్రభాతవార్త:** ఎస్ఐగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన శంకర్‌ను భీమ్ ఆర్మీ నారాయణఖేడ్ అధ్యక్షులు అనుముల తుకారాం సోమవారం మర్యాద పూర్వకంగా కలుసుకుని శాలువాతో సత్కరించారు. మండల ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని, మండలంలో శాంతి భద్రతలకు తమ వంతు సహకారం అందిస్తామని భీమ్ ఆర్మీ అధ్యక్షులు తుకారం, నాయకులు విఠల్, నహీం, సుభాష్, కృష్ణ, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# అధైర్యపడొద్దు .. ప్రజలకు అండగా కెటిఆర్

## షాబాద్ మాజీ జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి

**కొడంగల్, డిసెంబర్ 16ప్రభాతవార్త**

కొడంగల్ నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తలు ఎవ్వరూ అధైర్యపడవద్దని.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ అండగా ఉంటారని షాబాద్ మాజీ జడ్పీటీసీ, బీఆర్ఎస్ నాయకులు పట్నం అవికాష్‌రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని ఓ ఫంక్షన్‌హాల్ ఏర్పాటు చేసిన నియోజకవర్గ బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరై మాట్లాడారు. లగచర్ల ఘటనలో రైతుల పక్షాన పోరాడినందున మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డిని జైలుకు పంపించారని ఆరోపించారు. మీలో తాను ఒకడినంటూ కొడంగల్ ప్రజలకు ఎల్లప్పుడు అండగా ఉంటానని వారికి భరోసా కల్పించాలనే తనను దూతగా పంపించారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలనలో ప్రజలకు చేసింది ఏమి లేదని, కక్షపూరితంగా బీఆర్ఎస్ కార్యకర్తలను ఇబ్బందులు పెట్టడం తప్ప ఈ ప్రభుత్వం ప్రజలకు చేసింది ఏమిలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో ఇబ్బం దులు పెడుతున్నారని, వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత వ్వమేనని ఎవ్వరూ భయప డాల్సి న అవసరం లేదన్నారు. లగచర్ల ఘటనలో అమాయక గిరిజన రైతులను జైల్లో పెట్టారని, బీఆర్ఎస్ అధినేత, కేసీఆర్, కేటీఆర్‌లు ప్రతి నిత్యం కొడంగల్ ప్రజలు. రైతుల ఇబ్బందులను తెలుసుకుంటున్నారని, ఎవ్వరూ ఆందోళన పడాల్సి న అవసరం లేదని, తాము కొడంగల్ ప్రజలకు అండగా ఉంటామని భరోసా కల్పించారు. సమావేశంలో నియోజకవర్గంలోని కొడంగల్, బొంరా స్‌పేట్, దౌల్తాబాద్, కోస్గీ, మద్దూర్ తదితర మండలాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు శ్యాసం రామకృష్ణ, సలీం, దామోదర్‌రెడ్డి, కోట్ల యాదగిరి, మహేం దర్‌రెడ్డి, చాంద్‌పాష, కోట్ల మహిపాల్, మధుసుదన్‌యాదవ నవాజ్, రమే



ష్‌బాబు, ముడిగండ్ల క్రిష్ణ, పకీరప్ప, విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### నేడు తెలంగాణా భవన్‌కు కొడంగల్ బీఆర్ఎస్ నాయకులు

కొడంగల్ నియోజకవర్గంలోని నలుమూలల నుంచి భీఆర్ఎస్ నాయకులు భారీ సంఖ్యలో మంగళవారం హైద్రాబాద్‌లోని తెలంగాణా భవన్‌కు తరలిరా వాలని షాబాద్ మాజీ జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఈమేరకు మంగళవారం నియోజకవర్గ బీఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన దిశా నిర్దేశం చేశారు. నియోజకవర్గంలోని ప్రతి మండలం నుంచి 25 వాహనాల్లో తరలివచ్చేలా చర్యలు తీసుకోవాలని నాయకులకు సూచించారు. కాగా కొడంగల్ నియోజకవర్గ బీఆర్ఎస్ తాత్కాలిక ఇంచార్జ్‌గా షాబాద్ మజీ జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డిని కేటీఆర్ ప్రకటించే అవకాశం ఉన్నట్లు సమాచారం.



## పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్, డిసెంబర్ 16 ప్రభాతవార్త :** రంగారెడ్డి జిల్లా శంషాబాద్‌లోని శ్రీ చైతన్య పాఠశాల నందు నిర్వహిస్తున్న గ్రూపు 2 పరీక్షా కేంద్రాన్ని పరీక్షల నిర్వహణలో భాగంగా రెండవ రోజు సోమవారం జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా అభ్యర్థుల హాజరు వివరాలను అడిగి తెలుసుకున్నారు. పరీక్ష కేంద్రాల్లోని మౌళిక సదుపాయాలతో పాటు వైద్య సదుపాయాలను కలెక్టర్ పరిశీలించారు. పరీక్షకు హాజరు అయ్యే అభ్యర్థులను, పరీక్ష కేంద్రాలకు అనుమతించే క్రమంలో అభ్యర్థులను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని అధికారులకు సూచింపారు. పరీక్షలు నిర్వహిస్తున్న తీరును నిశితంగా పరిశీలించాలన్నారు. పక్కాగా పాటిస్తున్నారా లేదా అన్నది గమనించి పలు సూచనలు చేశారు. కమిషన్ మార్గదర్శకాలను పాటిస్తూ సాఫీగా పరీక్షలు నిర్వహించాలని అన్నారు. పరిక్షలు ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా జరిగేలా అన్ని చర్యలు తీసుకున్నామని కలెక్టర్ వెల్లడించారు.

### ఫిలిం సెంట్రల్ సెన్సార్ బోర్డు సభ్యురాలిగా శాలినిజాదవ్

**శంకర్ పల్లి, డిసెంబర్ 16, ప్రభాతవార్త:** ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యురాలిగా శాలిని జాదవ్ నియమితులయ్యారు. ఈ మేరకు జాతీయ సమాచార శాఖ రాష్ట్ర రీజినల్ అధికారి షిఫాలీ కుమార్ ఆమెకు నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా శాలిని జాదవ్ మాట్లాడుతూ మహిళలకోసం చేసిన సేవలను గుర్తించి ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యురాలిగా నియమించడం సంతోషంగా ఉందన్నారు. పదవి తనపై మరింత బాధ్యతను పెంచిందని, ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యురాలిగా జనహితం కోరే సినిమాలు రూపొందే విధంగా తనవంతు కృషి చేస్తానన్నారు. తాను మహిళల కొరకు చేస్తున్న సేవలకు తన భర్త సహకారం మారువలేనిదన్నారు. పదవికి వన్నె తెచ్చే విధంగా పనిచేస్తానన్నారు.

### శివాలయంలో హైదరాబాద్ ఏసిపి ప్రత్యేక పూజలు

**శంకర్‌పల్లి, డిసెంబర్ 16, ప్రభాతవార్త:** శంకర్‌పల్లి మండల పరిధిలోని చం దిప్ప గ్రామ శివారులోగల శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో సోమవారం హైదరాబాద్ ఏసిపి విక్రమ్ దేవ్ కరుణ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి అభిషేకం చేశారు. ప్రధాన అర్చకులు ఏసీపీ దంపతులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ చైర్మన్ గోపాల్ రెడ్డి ఏసీపీని స్వామివారి శేష వస్త్రంతో సన్మానించి స్వామి వారి చిత్రపటాన్ని బహూకరించారు.

### కొండకల్‌లో ఇందిరమ్మ ఇళ్ల పథకం సర్వే

**శంకర్ పల్లి, డిసెంబర్ 16, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించిన సర్వేను మండలంలోని కొండకల్ గ్రామంలో కార్యదర్శి ఎల్లయ్య ప్రారంభించారు ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలను సేకరించారు. పథకానికి అర్హులైన అభ్యర్థుల వివరాలను ప్రభుత్వం నిర్దేశించిన ఆన్లైన్ యాప్ లో పొందుపరచడం జరిగిందన్నారు. ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించి అర్హులకు పథకం అందేలా కృషి చేయాలని కోరారు.

### వరదనీటి కాలువను మూసి వేస్తున్నారని నిరసన

**ఘట్‌కేసర్, డిసెంబర్ 16, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ శివారెడ్డిగూడ మారుతీనగర్ ఈద్గా వద్ద ఉన్న నాలాను కొందరు ఆక్రమించే ప్రయత్నం చేస్తున్నారని సా ్థనికులు ఆందోళన వ్యక్తం చేశారు. బైపాస్ రహదారి సర్వీస్‌రోడ్డు పక్కన నాలాకు అడ్డంగా మట్టి పోసి వరదనీరు రాకుండా ఆక్రమణ చేస్తున్నారని వారు ఆరోపించారు. శ్రీనిధి నెస్ట్, మారుతీనగర్ నుంచి వర్షానికి వరదనీరు రహదారి కింద నుంచి కల్వర్టు ద్వారా వచ్చి ఎరుమల్లెవాగులో కలుస్తుందని తెలిపారు. ఈద్గా వద్ద ఉన్న కాలువ నుంచి నీరు బయటకు వెళ్లకుండా మట్టిపోసి మూసి వేసి కట్టడాలు చేస్తే ప్రయత్నాలు జరుగుతున్నాయని వారు పేర్కొన్నారు. మున్సిపల్, ఇరిగేషన్ అధికారులు విచారణ జరిపి వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్థానికులు మల్లారెడ్డి, సంజీవరెడ్డి, రాంరెడ్డి, అంజయ్య, మల్లేశ్‌యాదవ్, సత్యనారాయణయాదవ్‌లు నిరసన తెలిపారు.

### కన్నుల పండువగా అయ్యప్ప నగర సంకీర్తన

**కోహెడ, డిసెంబరు 16, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని కోహెడలో సోమవారం అయ్యప్ప సేవ సమితి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి సంకీర్తన శోభయాత్ర కన్నుల పండువగా జరిగింది. ఉదయం హరిహర క్షేత్రం నుంచి ప్రారంభమైన శోభాయాత్రలో అయ్యప్ప మాలధారులు అయ్యప్పస్వామి పాటలతో, భజనలతో భక్తులను అకట్టుకున్నారు. అయ్యప్ప నామస్మరణతో గ్రామం మార్మోగింది. భక్తులు అడుగడుగనా మంగళహారతులు ఇచ్చి కొబ్బరి కాయలు కొట్టారు. కార్యక్రమంలో ఆయప్ప సేవా సమితి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు. అయప్ప దేవాలయానికి స్థలం కేటాయించాలని తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేత కోహెడ మండల కేంద్రంలోని సాయిబాబా దేవాలయం పక్కన అయ్యప్ప దేవాలయ నిర్మాణానికి స్థలం కేటాయించాలని కోరుతూ సోమవారం అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో తహశీల్దార్ సురేఖకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో అయ్యప్ప సేవా సమితి అధ్యక్షులు రమేష్, ప్రధాన కార్యదర్శి సతీష్, కార్యదర్శి ఉపేందర్, సభ్యులు జయరాం, సుమన్, సతీష్, శ్రీనివాస్, రాకేష్, కిరణ్, రవి, నరేష్, ప్రసాద్, జగన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

### కేతకి ఆలయ ఇఓగా శివరుద్రప్ప బాధ్యతల స్వీకరణ

**ఝరాసంగం, డిసెంబరు 16, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఝరాసంగంలోని శ్రీ కేతకి సంగమేశ్వరస్వామి ఆలయ ఈఓగా శివరుద్రప్ప సోమ వారం బాధ్యతలు స్వీకరించారు. ఆలయానికి చేరుకున్న శివరుద్రప్ప ఆలయం లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వమించి ఈఓగా బాధ్యతలు స్వీకరించారు. ఆలయ అభివృద్ధికి ఆలయ సిబ్బంది, భక్తులు తమ వంతు సహకరించాలని ఈఓ శివరుద్రప్ప సూచించారు.

### రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన చైర్మన్

**నారాయణఖేడ్ టౌన్, డిసెంబరు 16, ప్రభాతవార్త:** పట్టణంలో కరస్‌గుత్తి రహదారి నుంచి కంగ్టి దహదారి వరకు నిర్మాణం చేపడుతున్న ఫార్మేషన్ రోడ్డునిర్మాణ పనులనుసోమవారం మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌స్వరూప్ శెట్కార్, వైస్ చైర్మన్ దారం శంకర్‌లు కౌన్సిలర్‌లతో కలిసి పరిశీలించారు.



చేవెళ్ల మండల కేంద్రంలోని విలేకరులలో మాట్లాడుతున్న బిఆఎర్ఎస్ రాష్ట్ర యువనాయకుడు పట్టోళ్ల కార్తీక్‌రెడ్డి

## చేవెళ్ల జాతీయ రహదారి పనుల జాప్యం అధికారుల తప్పదమే

**-రాజకీయాలకు అతీతంగా రోడ్డు పనుల కోసం కలసిరావాలి**
**-రిపోర్టు సమర్పించాలని గ్రీన్ ట్రిబ్యునల్ కోర్టు ఆదేశం**
**-బిఆఎర్ఎస్ రాష్ట్ర యువనాయకుడు పట్టోళ్ల కార్తీక్‌రెడ్డి వెల్లడి**

**చేవెళ్ళ, డిసెంబరు 16, ప్రభాతవార్త**

చేవెళ్ల మీదుగా వెళ్తున్న హైదరాబాద్-బీజాపూర్ జాతీయ రహదారి పనులు ముమ్మాటికి అధికారుల తప్పదం వల్లనే జాప్యం జరుగుతుందని బిఆఎర్ఎస్ రాష్ట్ర యువనాయకుడు పట్టోళ్ల కార్తీక్‌రెడ్డి వెల్లడించారు. సోమవారం చేవెళ్ల మండల కేంద్రంలోని గుడిపల్లి చంద్రశేఖర్‌రెడ్డి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమాశంలో పలు అంశాలను బిఆఎర్ఎస్ రాష్ట్ర యువనాయకుడు పట్టోళ్ల కార్తీక్‌రెడ్డి వెల్లడించారు. ఈ సందర్భంగా బిఆఎర్ఎస్ రాష్ట్ర యువనాయకుడు పట్టోళ్ల కార్తీక్‌రెడ్డి మాట్లాడుతూ 2017 సంవత్సరంలో రాష్ట్ర రహదారి నుండి జాతీయ రహదారిగా మార్చాలని ప్రతిపాదనలు పంపించాగా, 2018-19లో జాతీయ రహదారి నిర్మాణంకు డిపిఆర్‌ను సిద్ధం చేశారన్నారు. 2021 సంవత్సరంలో రోడ్డు నిర్మాణ పనులకు నిధులు విడుదల చేస్తున్నట్లు అప్పటి కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ప్రకటించారు. జాతీయ రహదారి పనులకు రూ.926 కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు కేంద్ర రోడ్డు రవాణా శాఖ కార్యాలయం అధికారులు ప్రకటించారన్నారు. రోడ్డు నిర్మాణం కోసం టెండర్‌ల ప్రక్రియకు అలస్యమైందన్నారు. ఇదిలా ఉండగా నగరానికి చెందిన ఎన్జీఓ 6 నవంబర్ 2023నాడు మర్రి చెట్లను నరకవద్దంటూ గ్రీన్ ట్రిబ్యునల్‌ను ఆశ్రయించారన్నారు. జాతీయ రహదారి పనుల మొదలు పెట్టకుడదని, ఎన్విరాన్‌మెంట్ ఇన్పాక్ట్ అసెస్మెంట్ రిపోర్టును నాలుగు నెలల్లో పూర్తి చేసి ఇవ్వాలని అదేశించిందన్నారు. నాలుగు నెల్లలో ఇవ్వాల్సిన రిపోర్టును సంవత్సరం కావస్తున్న రిపోర్టును ఇవ్వకపోవడం అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కన్పిస్తుందన్నారు. కోర్టుకు అధికారులు రిపోర్టును సమర్పిం చకపోవడం మూలంగానే జాతీయ రహదారి పనులు మొదలవ్వడంలేదని తెలుస్తుందన్నారు. అధికారులు వహించిన నిర్లక్ష్యం వల్లనే అనేక మంది రోడ్డు ప్రమాదంలో మరిణించారన్నారు. మళ్లీ గ్రీన్ ట్రిబ్యునల్ కోర్టు జూవాలజీకల్ సర్వే ఆఫ్ ఇండియా రిపోర్టును ఇవ్వాలని అదేశించిందన్నారు. జాతీయ రహదాని పనులు ఎలా చేస్తారు ఎ విధంగా చేస్తారని కోర్టు ప్రశ్నించగా ప్రాజెక్టు అధికారి నాగేశ్వర్‌రావు సమాధానం చేప్పలేక నీళ్ళు నమిలారన్నారు. కోర్టు ప్రతిసారి అధికారులపై అగ్రహం వ్యక్తం చేస్తున్న అధికారుల్లో మాత్రం మార్పురావడంలేదన్నారు. జాతీయ రహదారి అధికారులు నిమ్మకు నిరెత్తినట్లు వ్యవహరించడం వల్లనే పనులు సకాలంలో జరుగడలంలేదన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ క్రిష్ణారెడ్డి, చేవెళ్ల నియో జకవర్గ నాయకులు దేశమోళ్ల అంజనేయులు, మండల శాఖ అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్, యువజన అధ్యక్షుడు వంగ శ్రీధర్‌రెడ్డి, మండల కార్యదర్శి నరేందర్‌రెడ్డి, మాజీ సర్పంచులు మోహన్‌రెడ్డి, శివారెడ్డి, మాదవరెడ్డి, రాజు ప్రభాకర్‌రెడ్డి, మల్‌రెడ్డి, నరహ రిరెడ్డి, అంజనేయులు గౌడ్, మాజీ ఎంపిటిసి కావలి రవీందర్, మైనార్టీ నాయకుడు అబ్దుల్ ఘనీ, మండల ఉపాధ్యక్షుడు రామగౌడ్, క్రిష్ణా, ఆరిఫ్, దశరథ్, శేఖర్‌రెడ్డి, విఘ్నేష్‌గౌడ్, మాదవగౌడ్, తోట శేఖర్, మాదవరెడ్డి, మాణిక్యరెడ్డి, మహేందర్, ఎల్లయ్య, రాజు, రాఘవేందర్‌రెడ్డి, రాంప్రసాద్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



### విద్యాలయానికి కంప్యూటర్స్ అందజేసిన రోటరీ క్లబ్ సంస్థ

**కేశంపేట డిసెంబర్ 16 ప్రభాతవార్త** మారుతున్న కాలన్నీ బట్టి విద్యార్థుల్లో విద్యా నైపుణ్యాలకు దోహదపడేందుకు కంప్యూటర్లు, ప్రొజెక్టర్, స్క్రీన్‌లు బహూకరించడం అభినందనీ యమని సంగెం పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ అన్నారు. సోమవారం కేశంపేట మండల పరిధిలోని సంగెం గ్రామం లోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రోటరీ క్లబ్ సైబరాబాద్ సంస్థ వారి ఆధ్వర్యంలో ఉచితంగా కంప్యూటర్లు, ప్రొజెక్టర్, స్క్రీన్‌లు అందించారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న ఉచిత విద్యతో పాటు ప్రస్తుతం ఉన్న పోటిని తట్టుకోవడానికి విద్యార్థులకు అనుకూలంగా ఉండటానికి కంప్యూటర్స్, సౌకర్యాను తమ వంతు సహకారం అందించామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అంజని, పుష్పలత, ప్రసన్న లక్ష్మి కుమార్ శెట్టి, శివ జ్యోతి విద్యార్థులు, దాతలు పాల్గొన్నారు.

### హుసేన్ పూర్‌లో ఘనంగా గణిత మేళా





**కొడంగల్ రూరల్ ,డిసెంబర్ 16 ప్రభాతవార్త** కొడంగల్ మండలం హుసేన్ పూర్ గ్రామంలో ఈ రోజు ప్రాథమిక పాఠశాల లో గణిత మేళా నిర్వహిం చడం జరిగింది .ఇందులో భాగం గా విద్యార్థులకు గణిత పోటీ నిర్వహించి బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధా నోపాధ్యాయులు ఇల్లూరి క్రాంతి కుమార్ గారు, ఉపాధ్యాయురాలు సంధ్య ,మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

### వైభవంగా అయ్యప్ప స్వామి పడిపూజ

**గుమ్మడిదల, డిసెంబర్ 16 ప్రభాతవార్త:**

గుమ్మడిదల మండల పరిధిలోని బొంతపల్లి గ్రామంలో సోమవారం శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో పడిపూజ అంగరంగ వైభవంగా జరిగింది. అయ్యప్ప స్వాములు వందలాదిగా తరలివచ్చి అయ్యప్ప స్వామి భజనలు, సంకీర్తనలు, నామస్మరణతో బొంతపల్లి గ్రామం మారుమ్రోగింది. ఈ పడిపూజలో ముఖ్య అతిథులుగా పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కాట శ్రీనివాస్ గౌడ్, వారి సతీమణి సంగారెడ్డి మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు, అమీన్‌పూర్ 15వ వార్డు కౌన్సిలర్ కాట సుధ శ్రీనివాస్‌లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పుట్ట నర్సింగరావు, టీపీసీసీ కార్యవర్గ సభ్యులు కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి, మద్ది వీరారెడ్డి, సురభి నాగేంద్ర గౌడ్, గోవర్ధన్ గౌడ్, యువ నాయకులు ప్రతాప్ రెడ్డి, మూడు చింతల నరేందర్ రెడ్డి, పడమటి మహిపాల్ రెడ్డి, జిన్నారం మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, కావలి శంకర్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### అమ్మవార్లకు వెండి కవచములు అందజేత

**కొమురవెల్లి, డిసెంబరు 16, ప్రభాతవార్త :**

మండల కేంద్రంలోని శ్రీ కొమురవెల్లి మల్లికార్జన స్వామి దేవాలయంలో ఉన్న పోచమ్మ, ఎల్లమ్మ అమ్మవార్లకు హైదరాబాద్ ఈసీఐఎల్‌కు చెందిన గిల్లాకుమార్ యాదవ్ పద్మావతి దంపతులు రూ.10 లక్షల విలువ చేసే వెండి కవచములు సోమవారం అందజేశారు. అలాగే శ్రీ స్వామి వారి ప్రసాద తయారీశాలలో రూ.3 లక్షల ఫర్నిచర్ చేయిం చారు. కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు సురేందర్‌రెడ్డి, శ్రీరాములు, శంకర్, ఆలయ ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్, ఉప ప్రధాన అర్చకులు సాంబయ్య, ముఖ్య అర్చకులు అంజనేయులు, మల్లికార్జున్ తదితరులు ఉన్నారు.

### పెండింగ్ బిల్లుపై అసెంబ్లీలో ప్రభుత్వాన్ని హరీష్‌రావు నిలదీయడం హర్షణీయం

**సిద్దిపేట అర్బన్, డిసెంబరు 16, ప్రభాతవార్త :**

అసెంబ్లీలో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు తాజా మాజీసర్పంచ్‌ల పెండింగ్ బిల్లులు చెల్లించాలని ప్రభుత్వాన్ని నిలదీయడం హర్షిస్తున్నామని చిన్నకోడూరు మండల తాజా మాజీ సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు కాముని ఉమేష్‌చంద్ర, తాజా మాజీ సర్పంచ్‌లు కాల్వ ఎల్లయ్య, పరశురాములుగౌడ్, అంజనేయులు పేర్కొ న్నారు. జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గతంలో చేసిన బిల్లులు మేం ఎందుకు ఇస్తామని ప్రభుత్వం వ్యాఖ్యాలు చేయడం సరికాదన్నారు. తాజా మాజీ సర్పంచ్‌లు అసెంబ్లీ ముట్టడికి పిలుపు ఇవ్వకున్న పోలీసులు తమను అదుపులోకి తీసుకున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమపై కక్ష్య కట్టిందన్నారు. పెండింగ్ బిల్లులు చెల్లించిన తర్వాతనే స్థానిక సంస్థాల ఎన్నికలకు వెళ్లాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం పెండింగ్ బిల్లులు చెల్లించకపోవడంతో పలువురు తాజా మాజీ సర్పంచ్‌లు కూలీ పనులకు వెళ్లి మిత్తిలు చెల్లిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ గెలవదన్న భయంతోనే సిఎం పెండింగ్ బిల్లులు చెల్లించడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. పెండింగ్ బిల్లులు చెల్లించాలని అసెంబ్లీ హరీష్‌రావు ప్రశ్నించినందులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో తాజా మాజీ సర్పంచ్‌లు అజీజ్, నవీన్, రవీందర్‌గౌడ్, బిక్షపతి నాయక్ పాల్గొన్నారు.

## వివేకానంద స్ఫూర్తితో యువత ముందుకు సాగాలి

**గుమ్మడిదల, డిసెంబరు 16 ప్రభాతవార్త:** స్వామి వివేకానంద స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి పిలుపునిచ్చారు. గుమ్మడిదల మండల కేంద్రంలో జాతీయ రహదారి ప్రక్కన ప్రాథమిక పాఠశాల ఎదురుగా సీజీఆర్ ట్రస్ట్ ద్వారా తన సొంత నిధులతో స్వామి వివేకానంద నూతన విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి స్వామి వివేకానంద విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ చేశారు. ఈసందర్భంగా చిమ్ముల గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ దేశాలకు భారతదేశ గొప్పతనాన్ని, స్ఫూర్తిని చాటి చెప్పిన మహనీయుడు స్వామివివేకానంద అని కొనియాడారు. ఆయన స్ఫూర్తితో నేటియువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. . ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ కుమార్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి, గ్రామదేవాలయ కమిటీ అధ్యక్షులు లక్ష్మారెడ్డి, మల్లారెడ్డి, నంద్యాల విష్ణువర్ధనరెడ్డి, రమణారెడ్డి, మొగులయ్య, మందభాస్కర్‌రెడ్డి, సూర్య నారాయణ, సత్యనారాయణ, రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, జయపాల్‌రెడ్డి, ఉదయ్‌కుమార్, రామ్‌రెడ్డి, వెంకట్రాంరెడ్డి ,వాసుదేవరెడ్డి, మహిపాల్‌రెడ్డి, అయూబ్, బాల్‌రెడ్డి, మురళి, చంద్రారెడ్డి, అరవింద్ రెడ్డి, తుడుం రవి, బాబు యాదవ్, నవీన్ సాగర్, మేకల రవీందర్, కందిరాము, శ్రీకాంత్ గౌడ్, యువజన సంఘాలనాయకులు పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులో ఉంటేనే నిజమైన నాయకుడు

**గుమ్మడిదల, డిసెంబరు 16 ప్రభాతవార్త:** గుమ్మడిదల మండల కేంద్రంలో కాంగ్రెస్ జిల్లా యువ నాయకులు మూడుచింతల నరేందర్ రెడ్డి నూతన కార్యాలయాన్ని ఆదివారం పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రజల పార్టీ అని, ఏ వ్యక్తి కష్టకలంలో ఉన్నా తన అవసరాలను తీర్చే నాయకుడు ఎక్కడైతే ఉంటాడో అక్కడ ఖచ్చితంగా సేవ నిమిత్తమై వస్తారని, అలాంటి వారిని చేరదీసి తోచిన విధంగా సహాయం చేస్తూ పలు రకాలుగా ఆదుకోవడానికి ఒక అడ్డా అంటూ ఉండాలని, అదే నరేందర్ రెడ్డి అడ్డా అన్నారు. నేనుఉన్నా అంటూ తమకున్యాయం చేసే నాయకుడే బలంగా నిలబడతాడని, ప్రతీ నాయకుడు ఈ విధమైన ఆలోచన కలిగి ఒక కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకోవడం ఎంతో సంతోషకరమైన విషయమని మూడు చింతల నరేందర్ రెడ్డిని, తమ సిబ్బందిని అభినందించారు. అన్నివేళలా ప్రజలకు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ సహాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లామహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధారాణి, టీపీసీసీ కార్యవర్గ సభ్యులు కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి, జిన్నారం తాజా మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, గుమ్మడిదల మండలపార్టీ అధ్యక్షుడు పుట్ట నర్సింగరావు, జిన్నారం మండల బ్లాక్ కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, గోవర్ధన్ గౌడ్, ఆకుల ఆంజనేయులు, కవ్వం రవీందర్ రెడ్డి, రాజిరెడ్డి, శ్రావణ్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**NOTICE**
**IN THE COURT OF THE HON'BLE ADDITIONAL JUNIOR CIVIL JUDGE, IBRAHIMPATAN, RANGA REDDY DISTRICT, AT: IBRAHIMPATAN**
**O.S. No. 296 of 2024**
BETWEEN:
**Jahangir Bee & others** ...Plaintiffs
AND
**The Tahasildar, Ibrahimpatan Tahasil & others** ...Defendants
To:
**All Concerned**
Whereas the above named Plaintiffs filed the suit for Declaration to Declare the Plaintiffs as the Legal Heir of deceased **Syed Nazeer, S/o. Late Syed Jaffar,** he was died on 16-06-2018, the husband of the Plaintiff No.1 and the Father of the Plaintiff No.2 to 5 namely Syed Nazeer, S/o. Late Syed Jaffar was acquired the Open plot No. 35/1/A part, Plot No. 35/B, total admeasuring 130 Sq.Yards., in Sy.No.349/B, situated at Khalsa Ibrahimpatan village, Ibrahimpatan Mandal, Ranga Reddy District, the Plaintiffs herein being the legal heirs to the person and estate of deceased Syed Nazeer, S/o. Late Syed Jaffar, and the said Suit is stands posted on **23-12-2024,** Hence, if anybody is/are having any objection/s, they may appear before the above Hon'ble court on **23-12-2024 at 10-30 a.m.** either in person or through an Advocate, failing which the matter will be decided on merits.
// By order of the court//
**TULUVA RAVIKIRAN,** (TS 2072/2006)
**Advocate**
Ibrahimpatan, R.R. District